నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం ఫిబ్రవరి 18, 2025 www.navatelangana.com

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

● కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



అర్జీదారుల సమస్యలపై ప్రత్యేక చొరవ చూపి అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను ఆదే శించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు విన్నవించు కోవడానికి వచ్చిన అర్జీదారుల నుంచి కలెక్టర్ స్వయంగా దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను వివిధ శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పరిష్కారించాలన్నారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 86 దరఖా స్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ విజయలక్ష్మి, డీఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

ఏకశిలా జూనియర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

● కలెక్టర్‌కు విద్యార్థి సంఘాల నేతల వినతి

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా కేంద్రం కొత్తవాడ ప్రాంతం లో ఉన్న ఏకశిలా మహిళా జూనియర్ కళాశాలలో విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన కళాశాల లెక్చరర్ ఘటనపై విద్యార్థి సంఘాల నాయకులు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఏఐఎస్‌బీ రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదళ్ళ శరత్ , ఏబీఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల నరేష్, స్వేరోస్ జిల్లా మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌లు మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలలకు పంపిస్తుంటే వారికి సొంత పిల్లలు మాదిరిగా చూసుకోకుండా విద్యార్థులకు చదువు పాఠాలు చెప్పాల్సిన అధ్యాపకులు ఈరకంగా విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం సభ్య సమాజం తల దించుకునే విధంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలల వ్యవధిలో ఏకశిల విద్యాసంస్థలలో వరుస సంఘటనలు జరుగుతున్నా విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్నా జిల్లా యంత్రాంగం పట్టించుకునే పరిస్థితులు లేవన్నారు. వరుస సంఘటనలకు కేంద్రంగా మారిన ఏకశిల జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని, వరంగల్ జిల్లా వేణు రావుకాలనీలో అనుమతి లేకుండా నడుస్తున్న ఏకశీల జూనియర్ కళాశాలను మూసివేయాలని, యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్‌బీ జిల్లా కన్వీనర్ రోహిత్ , మోహన్ నాయక్ డీవైఎఫ్ఐ నాయకులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీపీలకు నిధులు విడుదల చేయాలి

● పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుగులోతు యాకుబ్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలని వరంగల్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు గుగులోతు యాకుబ్ నాయక్ కోరారు. మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీవో పాక శ్రీనివాస్‌లకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య గ్రామపంచాయతీలలో నిధులు లేమి, పెండింగ్ చెక్కుల చెల్లింపులు, ఫిబ్రవరి, 2024 నుండి నేటి వరకు ప్రభుత్వం నుండి నిధులు విడుదల కావడం లేదన్నారు. దీంతో గ్రామ పంచాయతీల నిర్వహణ భారం పంచాయతీ కార్యదర్శులపై పడిందని, గత సంవత్సరకాలం నుండి ట్రాక్టర్ నిర్వహణకు డీజిల్, ట్రాక్టర్ రిపేర్, తాగునీటి పైపుల లీకేజిల మరమ్మత్తు , గేట్ వాల్, హ్యాండ్ పంపు, మోటర్ల నిర్వహణ, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ భారంగా మారిందన్నారు ఫిబ్రవరి 28 లోపు పెండింగ్ చెక్కులు, చెల్లింపులు, గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోతే మార్చి 1 తేది నుండి గ్రామపంచాయతీల నిర్వహణ చేయలేమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం అసోసియేట్ అధ్యక్షులు కల్లెపు సదానందం, టీఎన్‌జీవోస్ జాయింట్ సెక్రటరీ రఘు, ఈసీ మెంబెర్ అశోక్, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా జాయింట్ సెక్రటరీ సుమన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్, పర్వతగిరి మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిధులు లేకపోతే పని చేయలేము..!

● ఎంపీడీవోకు వినతిపత్రం

నవతెలంగాణ-ఖానాపురం



గ్రామపంచాయతీలో సాధారణ నిధులు లేకపోతే గ్రామస్థాయిలో విధుల నిర్వహణ భారంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేస్తే తప్ప విధులు నిర్వహించలేమని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో సునీల్‌రాజ్‌కు గ్రామ పంచాయతీల పరిధిలో ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో అత్యవసర పనులకు, కార్యాలయ, పారిశుద్ధ్య, వీధి దీపాల, మంచినీటి నిర్వహణకు నిధులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. గత ఆగస్టు మాసం నుండి బిల్లులు విడుదల గాక పంచాయతీ కార్యదర్శులు వేతనాల నుండి గ్రామపంచాయతీల నిర్వహణ కొనసాగుతుందని అభివర్ణించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామాలకు సాధారణ నిధులు విడుదల చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న బిల్లులను సైతం వెంటనే విడుదల చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సట్ల సుప్రజ, నరహరి అనిత, దోమల రజిత, పులి స్రవంతి, దివ్య, శ్యామల, కల్పన, అబేద బేగం, సుధాకర్, యుగేంధర్, జనార్ధన్, బాలు, మహమ్మద్ హుస్సేన్, రవి, సురేష్, భరత్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

మానవ అవయవ అక్రమ రవాణా నిర్మూలనకు కృషి

● తహసీల్దార్ మొహమ్మద్ ఇక్బాల్

నవతెలంగాణ-కాశిబుగ్గ



స్వేచ్ఛాయుత సమాజ నిర్మాణానికి మానవ అవయవ అక్రమ రవాణా నిర్మూలనకు అందరం కలిసి పనిచేయాలని వరంగల్ తహసీల్దార్ మొహమ్మద్ ఇక్బాల్ పిలుపు నిచ్చారు. ఐజేఎం ఆధ్వర్యంలో రూపొందించిన మానవ అక్రమ రవాణా, బాండెడ్ లేబర్, వెట్టి చాకిరీ నిర్మూలన గోడ పత్రికను సోమవారం వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు వెట్టిచాకిరి, మానవ అవయవ దోపిడి లైంగిక వేధింపులు హింస నిర్మూలనకు స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం కలిసి పని చేసినప్పుడే స్వేచ్ఛాయుత సమాజ నిర్మాణం సాధ్యపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ సీనియర్, సిటిజన్ జ్యుడిషియల్ కమిటీ మెంబర్ అనితారెడ్డి స్వర్ణభారతీ యూత్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాలడుగుల సురేందర్, నవజీవన్ అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్ కుమార్, సిబ్బంది శారద, రాజు, నికిత సేవా వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి అయిత ఉష భాస్కర్, గంటి ఆనంద్ కలకోట చిరంజీవి, కుమారస్వామి, దినాకర్, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతతో ప్రజల వినతులు పరిష్కరించండి

● బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



నిబద్ధతతో ప్రజల వినతులపై స్పందించి పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్ర మాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కమిషనర్ హాజరై వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈసందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు మొత్తం 76 వినతులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో డా.రాజారెడ్డి, హెచ్‌వోలు రమేష్, లక్ష్మారెడ్డి, ఇన్‌ఛార్జ్ పట్టణ ప్రణాళిక అధికారి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఎగనామం..!

ఉపాధిహామీ పథకం..ఆధార్ లింకుతో ఏరివేత
వరంగల్ జిల్లాలో
2లక్షల39 వేల389 జాబ్ కార్డు కూలీలు
9061 మంది లబ్దిదారులే గుర్తింపు..
సమగ్ర కుటుంబ ఇంటింట సర్వే గాలికి
సర్కార్‌పై వ్యవసాయ కూలీల ఆగ్రహం..

నవతెలంగాణ-నర్సంపేట

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల అమలులో ఒక్కొక్కటి కోతలు విధిస్తూ వస్తుంది.. నిన్నటి వరకు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, రైతు భరోసా పథకాలను కుదిస్తూ రాగా తాజాగా వ్యవసాయ కూలీలకు హామీచ్చిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్దిదారుల ఎంపికలో కూలీలను ఏరివేత పనిలో పడింది.. భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరా అమలులో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రమాణికంగా తీసు కొంటుంది. ఆధార్ కార్డు అనుసంధానంతో లబ్దిదారులను జల్లడపడుతుంది. గుంట భూమి ఉన్నా.. ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని దినాలు చేసి ఉండకపోతే నిర్దాక్షిణంగా తొల గించేస్తుంది. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం పదేండ్లుగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిధుల కేటాయింపులో కోత విధిస్తూ వస్తుంది. ప్రతి ఏటా జాబ్ కార్డు కలిగిన కూలీలకు పనిదినాలు లేకుండా పోతున్నాయి.. ప్రతి పథకానికి సమగ్ర కుటుంబ ఇంటింటా సర్వేను ప్రమాణికంగా తీసుకొంటామని చెప్పిన ప్రభుత్వం ఆచరణలో పక్కన పెడేసినట్లు తెలుస్తుంది. ఉపాధి హామీ, ఆధార్‌కార్డుతో కొర్రీలు పెట్టి అత్యధిక మంది కూలీల సంఖ్యను కుదించేసి లబ్దిదారులను గుర్తించే పనిలో ఉంది. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సర్వే ఆధారంగా తీసుకున్నా రాష్ట్రంలో వ్యవసాయ, అనుబంధ కూలీలు కోట్లాది మంది ఉన్నారు. ఇప్పటికే మండలానికి ఒకే గ్రామాన్ని ఎంపిక చేసి ఆత్మీయ భరోసా కింద కొద్ది మందికి మాత్రమే ఇచ్చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. ఎన్నికల్లో వ్యవసాయ కూలీకి ఏటా రూ.12 వేలు ఇస్తామని హామీనిచ్చి తీరా నానా కొర్రీలతో తొలగించడం ఎంతవరకు సమంజసమని కూలీలు ప్రశ్నిస్తున్నారు. మచ్చుకు వరంగల్ జిల్లాలో ఉపాధి హామీ పథకం లెక్కల ప్రకారం చూసినా 1,20,060 కూలీల కుటుంబాలలో 2,39,380 మంది కూలీలు ఉన్నారు. ఇటీవల అధికారులు ఆత్మీయ భరోసా పథకానికి కేవలం 9061 మందిని మాత్రమే లబ్దిదారులను మాత్రమే గుర్తించారు. ప్రభుత్వం కుట్రలు చేసి లబ్దిదారుల సంఖ్యను కుదించేంచి కూలీలకు భరోసా లేకుండా తీరని అన్యాయం చేసిందని వ్యవసాయ కార్మిక సంఘం ఆగ్రహం వ్యక్తం చేస్తుంది.

వరంగల్ జిల్లాలో ఆత్మీయ భరోసా 9061 మందికే..!

వరంగల్ జిల్లాలోని 11 గ్రామీణ మండలాలు, 323 గ్రామ పంచాయతీల పరిధిలో ఉపాధి హామీ పథకం లెక్కల ప్రకారం చూసినా 1,20,060 కుటుంబాలు జాబ్ కార్డు కలిగి 2,39,380 మంది కూలీలు ఉన్నారు. ఇందులో 21వేల 504 ఎస్సీ, 27వేల 298 ఎస్టీ సామాజిక తరగతికి చెందిన కుటుంబాలు, 71వేల 258 ఇతర కుటుంబాలు ఉన్నాయి. ఇటీవల గ్రామ సభల్లో 10543 లబ్దిదారులు మాత్రమే గుర్తించి ఇందులో ఇతరాత్రా కొర్రీలు పెట్టి 9061 మంది లబ్దిదారులను మాత్రమే గుర్తించారు. ఆధార్ కార్డు అనుసంధానంతో ఉపాధి హామీ జాబ్ కార్డు, 20 రోజుల పనిదినాలు, గుంట భూమి ఉన్నా కారణాలు చూపి లక్షలాది మంది కూలీలను తొలగించినట్లు తెలుస్తుంది.

హామీల అమలు నుంచి పారి పోయేందుకే ప్రభుత్వం యత్నం



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు నుంచి పారిపోయేందుకే కుట్రలు, కుతంత్రాలు చేస్తుంది. వ్యవసాయ కూలీలందరికి రూ.12 వేలు ఇస్తామని హామీనిచ్చింది. తీరా అమలులో కూలీలను కుదించేందుకు నానా కొర్రీలు పెడుతుంది. వ్యవసాయ కూలీల ఎంపికలో ప్రభుత్వం వద్ద స్పష్టత లేకుండా పోయింది. ఉపాధిహామీ పథకం 20 రోజుల ప్రామాణికత అంటూనే మరో వైపు గుంట భూమి కూడా ఉండద్దు అంటూ చెబుతుంది. ఎకరం, రెండు ఎకరాల రైతులు కూడా ఉపాధి హామీ పనులు చేసే వ్యవసాయ కార్మికులే. వ్యవసాయ పనుల ముగిసిన తర్వాత మూడు, నాలుగు నెలలు ఇతరాత్రా పనులు చేస్తేనే కుటుంబాలు గడుస్తాయి. ఊరికి పది నుంచి ఇరవై మంది మాత్రమే కూలీలు ఉన్నట్లు చెబుతూ మిగతా వారందరిని ఉన్నత వర్గాలుగా చూపించే ప్రయత్నం చేయడం దుర్మార్గం. లక్షలాది మంది వ్యవసాయ కార్మికులను భరోసా పథకం వర్తించకుండా నానా కొర్రీలు పెట్టి కుదేంచడం అన్యాయం. వెంటనే స్పష్టమైన విధానంతో వ్యవసాయ కూలీలందరిని గుర్తించాలి. గ్రామాల వారిగా అర్హుల జాబితాను బహిర్గతం చేయాలి. లేక పోతే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుంది.

–భూక్య సమ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

భూమిలేని కూలీలందరికి బేషరుతుగా రూ.12వేలు ఇవ్వాలి



ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం భూమి లేని కూలందరికీ భేషరతుగా రూ.12 వేలు ఇవ్వాలి. ఉపాధిహామీ పనిదినాలను ముడిపెట్టడం సరైందికాదు. నిరుపేద కుటుంబాలను గుర్తించాలి. ఇటివల సర్వేలో కూడా ఎలాంటి భూమి లేదని చెప్పాం. భేషరతుగా అర్హులుగా పరిగణించి ఇవ్వాలి.

–ఉడుత పుష్ప, వ్యవసాయ కూలి, నల్లబెల్లి

వ్యవసాయ కూలీగానే బతుకుతున్నా



తనకు ఎలాంటి భూమి లేదు.కూలీగానే బతుకు వెళ్లదీస్తున్నా. ప్రభుత్వం ఎన్నికల ముందు రూ.12 వేలు ఇస్తామని చెబితే నమ్మి ఓట్లేశాం. ఇప్పుడేమో తిరకాసు పెట్టి అన్యాయం చేయాలని చూడడం ఎంతవరకు సమంజసం..? షరతులు లేకుండా కూలీలందరికీ భరోసా ఇవ్వాలి.

కుంచె వెంకన్న, వ్యవసాయ కూలీ, పెద్దమ్మ గడ్డ

షరతులు లేకుండా రూ.12వేలు ఇవ్వాలి



రోజు కూలీ చేస్తేనే కుటుంబం గడుస్తుంది. సర్కార్ ఎన్నికల్లో చెప్పేది ఒక్కటి ఇప్పుడు మరోకటిగా చేసి కూలీలకు షరతులు పెట్టి ఎగనామం పెట్టాలని చూడడం సరైంది కాదు. ఊరికి పది మందికి ఇచ్చి చేతులు దులుపు కోవడమేనా.. ఇదేనా ఇందిరమ్మ ప్రభుత్వం..? భూమి లేని వారందరికి భరోసా ఇవ్వాలి.

వేముల చంద్రయ్య, వ్యవసాయ కూలీ, ఖానాపురం

సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గం ఆదర్శనీయం..

● ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి.

నవతెలంగాణ-సంగెం.



మండల కేంద్రంలో నిర్వహించిన బంజారాల ఆరాధ్య దైవం, సంఘ సంస్కర్త శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, గిరిజన సాంప్రదాయాల ప్రకారం నిర్వహణ కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బొగ్ బండార్ సమర్పించారు.అంతకుముందు లంబాడి నృత్యం, ఆటపాటలతో సేవాలాల్ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని తెలిపారు. జంతుబలులు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచిన నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అని, ఆయన ఆశయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుందన్నారు. సేవాలాల్ దేవాలయానికి మండల కేంద్రంలో భూమిని కేటాయిస్తామని, పరకాల నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షల 30వేల నిధులు వెచ్చించిందని, వీరంతా భూమిని, కష్టాన్ని, ధర్మాన్ని నమ్ముకున్నవారన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ అని, గిరిజన హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని, వారి కృషి మరువలేనిదన్నారు. గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత, అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. పండుగ వాతావరణం మధ్య వేడుకలు జరుపుకోవడం ఆనందాన్ని ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం బంజారుల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. గిరిజన తండాల్లో మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్షురాలు గుగులోతు వీరమ్మ గోపీసింగ్, నిర్వహణ కమిటీ అధ్యక్షుడు గుగులోతు రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరసింహ నాయక్, అచ్చ నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, నాయకులు విలాసాగరం వెంకటేశ్వర్లు, ఎండీ.పాషా, గుగులోతు లక్ష్మణ్, రామ్‌ధన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ కథనానికి స్పందించిన ' కలెక్టర్'

● ఉపాధ్యాయ సంఘాల లీడర్లతో తహసీల్దార్ సమావేశం

నవతెలంగాణ-రాయపర్తి



నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న ఉన్నందున పాఠశాలలో ఉపాధ్యాయులు నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల పని వేళల్లో సెల్ ఫోన్స్ వినియోగిస్తూ ప్రచారం చేస్తుండడం, ఇతర పాఠశాలల్లో ప్రచారం చేస్తుండడంతో సోమవారం నవతెలంగాణ దినపత్రికలో "పాఠశాల వేళల్లో ప్రచారం జోరు" అనే కథనం ప్రచురితం కావడంతో జిల్లా కలెక్టర్ సత్యశారద స్పందించారు. పత్రికలో వచ్చిన కథనానికి వివరణ ఇవ్వాలని రాయపర్తి తహసీల్దార్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. ఈసందర్భంగా తహసీల్దార్ ఎంపీడీఓ కిషన్, ఎంఈఓ నోముల రంగయ్యల సమక్షంలో ఉపాధ్యాయ సంఘాల లీడర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పాఠశాల పనివేళల్లో ఉపాధ్యాయులు సెల్ ఫోన్స్ ఉపయోగించినా, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ నియమావళి అనుగుణంగా ఉపాధ్యాయులు నడుచుకోవాలన్నారు. పాఠశాల పని వేళల్లో ఉపాధ్యాయులు ప్రచారం చేయరాదని ఇతరులు ప్రచారం చేయడానికి వచ్చినా అనుమతించవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ నియమావళిని ఉల్లంఘించిన వారిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈసమావేశంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

నవతెలంగాణ - రాయపర్తి



బీఆర్ఎస్ పార్టీ నాయకులు విచక్షణ మరిచి కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హామ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్‌రెడిల్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మైలారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో చేసుకునే దుర్గమ్మ తల్లి ఉత్సవాల్లో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని రాద్ధాంతం చేశారని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించి జూలుం చేసిన దానికి పోలీసులు బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేశారని తెలిపారు. తప్పు చేసిన వారిపై పోలీసులు కేసులు పెడితే బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మారమ్మ దేవాలయంలో పూజలు చేయకుండా బీఆర్ఎస్ నాయకులు అడ్డుపడడంతో పోలీసులు శాంతి యుతంగా వారిని అదుపు చేసే ప్రయత్నం చేయగా వారు రెచ్చిపోయి ప్రవర్తించారని వివరించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని అందులో కాంగ్రెస్ నాయకులపై విషం చిమ్మే విధంగా మాట్లాడవద్దని హితవు పలికారు. ఈసమావేశంలో ఈఎంసీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, మండల నాయకులు ఊళ్లెంగుల యాదగిరి, మునావత్ రవి, ఐరెడ్డి రెడ్డి ఎల్లా రెడ్డి, మచ్చ రమేష్, లేతకుల రత్నాకర్ రెడ్డి, చెవ్వ కాశీనాథం, చిర్ర శ్రీధర్, పేరాని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మిల్లు కార్మిక భవన్‌పై రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆజంజాహీ మిల్లు కార్మికుల స్థలం, కార్మిక భవనం కూల్చివేసిన సంఘటనపై సోమవారం కాశిబుగ్గలో అల్ ట్రేడ్ యూనియన్, ప్రజా, విద్యార్థి, మహిళ సంఘాలు, పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ప్రముఖ వస్త్ర వ్యాపారి కాసం ఓం నమశ్శివాయ కార్మిక యూనియన్, వామపక్షాలపై హైకోర్టులో వేసిన పిటిషన్ ఉపసంహరించుకోవాలని, అర్జీ స్థలం రిజిస్ట్రేషన్ రద్దు చేసుకొని కార్మికుల పరం చేయాలని తీర్మానించారు. 318 మంది కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేక జీవో అమలు చేసి మిల్లు స్థలంలోనే నివాస స్థలాలు ఇవ్వాలని, లేనిఎడల అన్ని పార్టీలతో పెద్ద ఎత్తున సదస్సు నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో వివిధ పార్టీల, సంఘాల నాయకులు గన్నారపు రమేష్, ముక్కెర రామస్వామి, మాలోతు సాగర్, నర్ర ప్రతాప్, అక్కినపల్లి యాదగిరి, నున్న అప్పారావు, కొంపెల్లి ప్రవీణ్, జనగాం కుమారస్వామి, చుక్క శ్రీను, నరసింహరావు, హరిబాబు, ఇనుముల శ్రీనివాస్, డాక్టర్ కొణతం కృష్ణ, పెరుమాళ్ల లక్ష్మణ్, వల్లందాస్ కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్‌ను ప్రభుత్వం పదవీ కాలం 6నెలలు పొడిగించిన సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో చైర్మన్‌కు పూల మాలవేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, నాయకులు రాజు యాదవ్, శ్రీనివాస్, విజయ, దేవేందర్, నరేష్, భాస్కర్, వీరన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | ఫిబ్రవరి 18, 2025 | www.navatelangana.com

సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-సుబేదారి

సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ కే.అనితారెడ్డి,ఏసీపీ కే.విజయ్‌కుమార్‌లు అన్నారు. సుబేదారిలోని కేయూ ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాలలో ఉమెన్ గ్రీవెన్స్‌సెల్ ఆధ్వర్యంలో సోమవారం 'సైబర్‌నేరం, హ్యూమన్ ట్రాఫికింగ్ 'అనే అంశంపై ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు నేడు సైబర్ నేరం అనేది సాంకేతిక విధానంతో ముడిపడిఉంది. సాంకేతికఅభివృద్ధి ద్వారా కొంతమంది వ్యక్తులు మానవ వ్యక్తిగత జీవన విధానంలోనికి చొరబడి నేరాలకు పాల్పడుతున్నారన్నారు. మానవ అభివృద్ధిలో సాంకేతిక వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతున్నప్పటికీ దీనినిఉపయోగించి అమాయకులైన విద్యార్థులను, యువతను సైబర్ నేరం ద్వారా ట్రాక్ చేస్తున్నారని, ఉద్యోగాలు కల్పిస్తామని అమాయక ప్రజలను నమ్మించి అనేక మోసాలకు పాల్పడుతున్నది సైబర్ క్రైమ్ నేరస్తులన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, ఉమెన్ సెల్ డైరెక్టర్ శ్రీలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందుతాగి రైతు ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-భీమదేవరపల్లి

తనకు రావలసిన వాటా వ్యవసాయభూమి తన అన్న కొడుకు అక్రమంగా పట్టా చేయించుకున్నాడని మనస్థాపంతో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్న సంఘటన మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో రాచర్ల కొమురయ్య, బక్కయ్య, మీనయ్యలు అన్నదమ్ములు. తమ తల్లిదండ్రుల నుండి వంశపార్యపరంగా వచ్చిన వ్యవసాయ భూమినిసమానంగా పంచుకున్నారు. మిగతా ఇద్దరు సోదరులు భూములు పట్టాచేయించుకోగా బక్కయ్య ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో అప్పట్లో పట్టా చేయించుకోలేదు. ఇదే అదనుగా భావించిన బక్కయ్య అన్న కుమారుడు, మాజీ సర్పంచ్ రాచర్ల సారయ్య తన పలుకుబడితో 1.06 ఎకరాల భూమిని అక్రమంగా తనపేర పట్టా చేయించుకున్నాడు. అక్రమంగా పట్టా చేయించుకున్న భూమినితనకు పట్టా చేయించమని రాచర్ల సారయ్యను ప్రాధేయపడినా పట్టించుకోవడం లేదు. దీంతో బుధవారం ఉదయం సారయ్య ఇంటికి బక్కయ్య వెళ్లగా ఆయన భార్య పద్మ అసభ్యపదజాలంతో దూషించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన బక్కయ్య తనతో తెచ్చుకున్న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం బక్కయ్యను వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

ధ్వజస్థంభ ప్రతిష్ఠాపనలో ఎర్రబెల్లి పూజలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గ్రేటర్ కార్పొరేషన్ పరిధి 55వ డివిజన్ భీమారం గౌరీ శంకర ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా 55వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అటికం రవీందర్ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విదేశీ విద్యాపథకంలో బీసీల కోటా పెంచాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం కింద విదేశాలకు వెళ్లే బీసీ విద్యార్థుల సంఖ్యను పెంచాలనే ప్రతిపాదిత ఫైలుపై సీఎం నిర్ణయం తీసుకోవాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు సీఎంకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం ద్వారా విదేశాలకు వెళ్లి చదువుకోవాలనే బీసీ విద్యార్థుల కల కలగానే మిగిలిపోతుందన్నారు. విదేశాలకు పంపే విద్యార్థుల సంఖ్యను 300 నుండి 1000కి పెంచాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు.

ఏకశిల విద్యార్థుల సేవా భావం

నవతెలంగాణ-దామెర



దామెరలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు సహృదయ వృద్ధాశ్రమాన్ని సందర్శించి నిత్యావసర సరుకులు, దుప్పట్లు, దుస్తులు అందించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. సేవాభావం చాటుకున్న విద్యార్థులను ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు పాటించడం జీవితంలో చాలా అవసరమని, నేటి తరం పిల్లలకి చదువుతోపాటు సేవాభావంతో కూడినటువంటి ప్రవర్తనని పాఠశాల దశలోనే నేర్పించాలన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన తెలుగు ఉపాధ్యాయులు న వీన్, స్వరూప,రాణి, మమత,వినయ్‌లను అభినందించారు. ఈ కార్యక మం లో వైస్‌ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్ ఇంచార్జ్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-దామెర

దామెర మండల ఎంపీడీవో గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గజ్జల విమలకు బిఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ, మాజీ మండల వైస్ ఎంపీపీ జాకీర్ అలీ,పిఎసిఎస్ చైర్మన్ బొల్లు రాజు, గరిగే కృష్ణమూర్తి, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ శుభ్రం చేసిన మున్సిపల్ కార్మికులు

'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-పరకాల



'డంపింగ్ యార్డ్‌గా మారిన డ్రైనేజీ'ఎట్టకేలకు శుభ్రంగా మారింది. సోమవారం 'నవతెలంగాణ'లో ప్రచురితమైన 'డంపింగ్ యార్డ్ గా మారిన డ్రైనేజీ' కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. డ్రైనేజీ వ్యర్థాలను తొలగించాలనే మున్సిపల్‌కమిషనర్ ఆదేశాల మేరకు సిబ్బంది శుభ్రం చేయడంతో స్థానికులు 'నవతెలంగాణ'కు కృతజ్ఞతలు తెలిపారు.

పశుపతినాథ్‌స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని వల్లభాపూర్ పశుపతినాథ్ స్వామి దేవాలయంలో నవమ వార్షికోత్సవం పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో హట్టహాసంగా పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు గంజి భావనారుషి, రామారావ్, చెట్ల చంద్రమౌళి, అనంతరాములు, హరికృష్ణ, సుదర్శన్, నవీన్, శ్రీనివాస్, తరుణ్ ,రఘుపతి, ఠాగూర్, తిరుపతి, శ్రీనివాస్, ప్రధాన అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి పాల్గొన్నారు.

ఘనంగా భేటీ బచావో బేటి పడావో ఉత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూరు

బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని అక్కంపేటలో అవగాహన కార్యక్రమం మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ సభ్యులు, జెండర్ స్పెషలిస్ట్ మానస ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. ఆడపిల్లలు ఇప్పుడు అన్ని రంగాల్లో ముందుఉన్నారని చెప్పారు టోల్ ఫ్రీ నెంబర్స్ 100,181,14567, 1098 గురించి చెప్పారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మల్లికార్జున్, స్కూల్ స్టాఫ్ సఖి లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేసు వర్కర్ అనూష, చైల్డ్ లైన్ కౌన్సిలర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం మంద శ్రీకాంత్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత నెల రోజుల క్రితం ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలు, డిగ్రీ కళాశాలల్లో, హాస్టల్స్ లలో సర్వే చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో విద్యార్థుల కు సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్రఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు మరుగుదొడ్లు, తాగునీరు, తరగతి గదులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గదుల్లో ఫ్యాన్లు, లైట్స్ లేకపోవడం, స్పోర్ట్స్ కిట్స్ లేమివంటి అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి బిరేడ్డి జస్వంత్,ప్రశాంత్, సాయి పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ ఈనెల 26వ తేదీన మహా శివరాత్రి ఉత్సవాలపై దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఆర్టీసీ, విద్యుత్, ఆర్అండ్‌బీ, అగ్నిమాపక, వైద్యఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ దేవాలయాలైన హనుమకొండలోని రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంతో పాటు మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో మహాశివరాత్రి ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మహాశివరాత్రి నేపథ్యంలో ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని, విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు మున్సిపల్ అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు.

శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, అదేవిధంగా మహిళా భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఎక్కువ గనుక మహిళా పోలీస్ సిబ్బంది ఎక్కువగా ఉండేటట్టు చూసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆలయాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా బ్యారికేడింగ్‌తో పాటు మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. 24 గంటల పాటు పారిశుద్ధ్య నిర్వహణ చేయాలని, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మహాశివరాత్రి ఉత్సవాల సంబంధించిన పోస్టర్లను కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి.గణేష్, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఇతర శాఖల అధికారులతో పాటు వేయి స్తంభాల గుడి ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, ఇతర వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-సుబేదారి

అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, టాయిలెట్స్, తదితర అభివద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఐసీడీఎస్ అధికారులు, సూపర్ వైజర్లు, పంచాయతీరాజ్ అధికారులతో అంగన్వాడీ కేంద్రాల్లో అభివృద్ధిపనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టుఏరియాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పెయింటింగ్, టాయిలెట్స్, తదితర అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన పనులను నాణ్యతగా త్వరగా పూర్తి కావాలన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి పనులు పూర్తయినట్లయితే వెంటనే బిల్లులు సమర్పించి వాటికి పేమెంట్ జరిగేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమఅధికారి జయంతి, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధశాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వో వైవీ.గణేష్ వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 70 వినతులను ప్రజలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రజలు అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో శ్రీను, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్‌తో ప్రజలకు మరింత చేరువగా పోలీస్ వ్యవస్థ

- క్యూఆర్ కోడ్ డిజిటల్ వ్యవస్థ ద్వారా సేవలు



నవతెలంగాణ-నక్కలగుట్ట

పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం, పోలీస్ సేవలను ప్రజలకు మరింత దగ్గరగా చేర్చేందుకు, శాంతిభద్రతలను కాపాడేందుకు, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించేందుకు పోలీసుల పాత్ర ఎంతో అవసరం ఉంది. పోలీసులు సత్వర సేవలందించేందుకు పోలీస్‌శాఖ కొత్తగా ప్రత్యేక క్యూఆర్ కోడ్ డిజిటల్ వ్యవస్థను ప్రారంభించింది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుడు అక్కడ వస్తున్న ఇబ్బందులు, అందించే సేవలు, పోలీసుల వ్యవహార శైలి తీరు గురించి నేరుగా క్యూఆర్ కోడ్ ద్వారాఫిర్యాదును, సలహాలను పొందవచ్చు. ఈ క్యూఆర్ కోడ్ వివిధ పోలీస్‌స్టేషన్స్, రద్దీగా ఉండే బస్టాండ్ లలో ఏర్పాటు చేయడం ద్వారా పోలీసు ప్రజలకు దగ్గరగా, ప్రజలకు పారదర్శకంగా, ఫిర్యాదుదారుని అభిప్రాయం తెలుసుకునేందుకు సత్వరన్యాయం జరిగేందుకు ఈ క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తెచ్చింది. ప్రజల అభిప్రాయాలు, గంజాయి, రేషన్ బియ్యం, దొంగతనాలపై పిటిషన్ లేదా ఫిర్యాదు, ఎఫ్ఐఆర్, ఈ-చలాన్, ట్రాఫిక్ నిబంధనలు, పాస్‌పోర్ట్ ధ్రువీకరణతో పాటు ఇతర అంశాలపై తెలియజేయవచ్చు.

క్యూఆర్ కోడ్‌పై పోలీస్ స్టేషన్‌లో నిబంధనలు

రాష్ట్ర పోలీస్‌శాఖ క్యూఆర్ కోడ్ పై ప్రత్యేక నిబంధనలు ఏర్పాటు చేసింది. ఫిర్యాదుదారుడు పోలీస్ స్టేషన్ రాగానే కనిపించేందుకు 5 పెద్ద పెద్ద పోస్టర్లు ఏర్పాటుచేసింది. ముఖ్యంగా జనవాసాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఫిర్యాదుదారునకు క్యూఆర్ కోడ్ కనిపించే విధంగా ఏర్పాటు చేసింది.

సత్వర న్యాయం కొరకు...

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు తీసుకువచ్చిన క్యూఆర్ కోడ్ విధానం పై ప్రజల అవగాహన కొరకు ప్రచారం చేస్తామని, పోలీసు వ్యవస్థపై సదాభిప్రాయం కలిగి ఎందుకు, పోలీసుల పనితీరు మెరుగు పరచడానికి పనిచేస్తుందని, క్యూఆర్ కోడ్ విధానం ద్వారా ధనిక, పేద తారతమ్యం లేకుండా సత్వర న్యాయం అందించవచ్చునని తెలిపారు

క్యూఆర్ కోడ్ పద్ధతి ద్వారా పోలీస్ వ్యవస్థలో మార్పు : ఎల్.దీప, ఐద్వా హనుమకొండ జిల్లా కార్యదర్శి



పేద మహిళలు వారి కేసులను త్వరగా పట్టించుకునే విధంగా, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయేవారు. అలాంటి వారికి ఈ క్యూఆర్ కోడ్ మంచి అవకాశం వారి సమస్యలను పట్టించుకోని అధికారులపై చర్య తీసుకోవడానికి, పై అధికారికి వెంటనే సమాచారాన్ని తెలియజేయడానికి, ఎంత పెద్ద బడా బాబులైనా, రాజకీయ నాయకులు ఉన్న కేసుని పక్కదో వ పట్టించేలా సాయపడే అధికారిపై ఫిర్యాదు చేయడానికి సహాయపడుతుంది. త్వరగా బాధ్యుల కేసు విచారణ జరిగే విధంగా ఎంతో మేలు కలిగిస్తుంది. ప్రతి ఒక్కరి వద్ద స్మార్ట్ ఫోన్స్ ఉన్నాయి.

కాబట్టి కేసు చార్జిషీట్ ఫైల్ ముందుకెళ్లాయా లేదా కేసు వివరణ పూర్తిగా తెలుసుకోవడానికి ఈ క్యూఆర్ కోడ్ ఉపయోగపడుతుంది. సిటీలోనే కాకుండా గ్రామాల్లోనూ క్యూఆర్ కోడ్ పద్ధతి దాని వినియోగం తెలియజేసే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలి.

ఘనంగా బొండ్రాయి పునఃప్రతిష్ఠాపన

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని కొప్పులలో శ్రీలక్ష్మి భూలక్ష్మి సమేత సీతలాంబ (బొడ్రాయి), పోచమ్మ తల్లి విగ్రహాల పునఃప్రతిష్ఠాపన నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతే అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. కొప్పుల ప్రజలకు ఎల్లప్పుడు అందు బాటులో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని వినతి

నవతెలంగాణ-దామెర



మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులపై పెండింగ్ బిల్లులను చెల్లించాలని సోమవారం ఎంపీడీవో గజ్జల విమలకు వినతిపత్రం అందించారు. గత సంవత్సరం పంచాయతీల పాలకవర్గాల కాలపరిమితి ముగిసిన దగ్గర నుండి గ్రామపంచాయతీల్లో రోజువారి నిర్వహణ ఖర్చులు పారిశుద్ధ్య నిర్వహణకు కావలసిన ట్రాక్టర్ డీజిల్, బ్లీచింగ్ పౌడర్, పారిశుద్ధ్య సామాగ్రి, వీధిదీపాలు, తాగునీరు, పైపులైన్ల మరమ్మతు మొదలైన సమస్యల పరిష్కారానికి అప్పులు చేశామని వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. లేనిచో వేసవికాలం సమీపిస్తున్నందున సమస్యలు మరింత జటిలమయ్యే అవకాశం ఉన్నందున వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంగాచారి, జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం ప్రధాన కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, రాష్ట్ర ఈసీ మెంబర్ హర్షం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్, జాయింట్ సెక్రటరీ శివశంకర్, వేణుమాధవ్, మణిదీప్, కవిత, సిరివెన్నెల, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి మృతి తీరనిలోటు : ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-ఆత్మకూరు



కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆత్మకూరు కు చెందిన బయ్య తిరుపతి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం కాంగ్రెస్ మండలశాఖకు తీరని లోటు అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేస్తూ క్రియాశీలక పాత్ర పోషిస్తూ తనదైన శైలిలో బీసీవర్గాల అభివృద్ధి కృషి చేసిన నాయకుడని తెలిపారు. సోమవారం ఆత్మకూరులోని ఆయన నివాసంలో భౌతికకాయానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను అన్నివిధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐల ఆర్థిక చేయూత

నవతెలంగాణ-ఐనవోలు



2012లో ఎస్ఐగా ఎంపికై 2016లో రోడ్డు ప్రమా దంలో మృతిచెందిన ఐనవోలు మండలంలోని పున్నేలు గ్రామానికి చెందిన జిల్లా అంబేద్కర్ కుటుంబానికి 2012 బ్యాచ్ ఎస్ఐలు రూ.4లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ సిఐ ఐటీ కోర్, వరంగల్ కమిషనరేట్, సురేష్ ఎస్‌బీ-సిఐ ములుగు, బి రవీందర్ సిఐ- టీఎస్ ఎస్‌పీబీ, ఎస్ఐలు పస్తం శ్రీనివాస్, రాజు మామునూరు, రవికుమార్, వెంకన్న పిటిసి, శ్రీకాంత్, ప్రభాకర్ సిఐడి పాల్గొన్నారు.

వీఓఎపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సుబేదారి



మహిళా సంఘాల్లోని సభ్యుల డబ్బులను ఖాతాల్లో జమ చేయకుండా రూ.17 లక్షలు సొంతానికి వాడుకున్న ఐకేపీ వీఓఎపై చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల సభ్యులు కలెక్టర్ పి.ప్రావీణ్యకు వినతిపత్రాన్ని అందించారు. అంతకుముందు హనుమకొండ కలెక్టరేట్ వద్ద మహిళ సంఘాలు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన సిరి గ్రామైఖ్య సంఘం సభ్యులు స్త్రీ నిధి సంస్థ నుంచి 25 సంఘాల సభ్యులు రుణాలు పొందారు. అయితే ఈ రుణాలకు నెలవారి చెల్లింపులను సిరి గ్రామైఖ్య సంఘంలో వీఓఎగా పని చేస్తున్న కొత్త పద్మ చెల్లించారు. సభ్యులు చెల్లించిన డబ్బులను బ్యాంకులో జమ చేయకుండా సొంత అవసరాలకు వాడుకుంటుందని మహిళ సంఘం సభ్యులు ఆరోపించారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని బైట్స్ సంఘం సభ్యులు కోరారు.

ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కార్యదీక్షాపరుడు కేసీఆర్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మ దినం సందర్భంగా బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం 61 వ డివిజన్ సిద్ధార్థనగర్‌లోని సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఫాతిమా చౌరస్తాలోని మదర్ థెరిస్సావిగ్రహం దగ్గర మొక్కలు నాటి పంపిణీ చేశారు. అనంతరం ఫాతిమా నగర్ లోని హౌస్ ఆఫ్ జాయిలో మానసిక దివ్యాంగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కాజీపేట చౌరస్తాలో నాయకులు గబ్బెట శ్రీనివాస్, నార్లగిరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పా ల్గొని, కేక్ కట్ చేసి కేసీఆర్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ నారాయణ, ఉడతల సారంగపాణి,నాయకులు సుంచు కష్ణ, ఇమ్మడి రాజు కుమ్మరి కోటి లింగం, దువ్వ కనక రాజు, హరినాథ్, రంజిత్, తాళ్లపెల్లి రమేష్, ప్రభాకర్, జానకి రాములు, వెంకన్న, పుల్లయ్య, రాంచందర్, పరుశురాములు, షఫీ, సాంబయ్య , అనిల్, శ్రీకాంత్ చారి, భరత్, మహమూద్, రఘురాం, హరి, శేఖర్, కిట్టు, శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



వేయిస్తంభాల ఆలయంలో పూజలు

హనుమకొండ చౌరస్తా : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం వేడుకల బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమాలు నిర్వహించారు. వేయిస్తంభాల దేవాలయంలో పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో రుద్రేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, ఉడతల సారంగపాణి, సుంచు కృష్ణ, ఇమ్మడిరాజు, కుమ్మరి కోటిలింగం, దువ్వ కనక రాజు, హరినాథ్, రంజిత్, తాళ్లపెల్లి రమేష్, ప్రభాకర్, జానకి రాములు, వెంకన్న పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పరకాల : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు పరకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్ అడప రాము, ఏంసీ డైరెక్టర్ నక్క చిరంజీవి,బిఆర్ఎస్ నాయకులు శతరాసి సనత్,హమీద్, ఇంగిలి వీరేష్ రావులు పరకాల సివిల్ హాస్పిటల్‌లో రోగులకు, అటెండెంట్‌లకు పండ్లు పంపిణీ చేశారు.

ఐనవోలు : బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నందన సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు, మండల ఇన్చార్జి గుజ్జ గోపాల్‌రావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దామెర : మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ, మాజీ ఎంపీపీ కాగితాల శంకర్, మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, పిఎసిఎస్ చైర్మన్ బొల్లురాజు, గరిగే కృష్ణమూర్తి, పున్నం సంపత్, కూనాటి సునీల్‌రెడ్డి, రఘుపతిరెడ్డిలు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించి కేక్ కట్‌చేసి అనంతరం పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ,సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ శేషగిరి, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, నాయకులు తంగెడ మహేందర్, గొల్లెమహేందర్, గోడిశాల వినయ్‌గౌడ్, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, చెవుల తిరుపతి, సాతూరి శంకర్, మదార్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూ పాల పల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కేక కట్ చేసి స్వీట్లు, పండ్లుపంపిణీ చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదినవేడుకలు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హాజరై కేక్ కట్ చేసి కేసీఆర్ నియోజకవర్గ ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలిపి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు లెతాకుల సంజీవరెడ్డి, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మి నరసింహస్వామి జాతర

వేలం పాటల ఆదాయం రూ.21లక్షల15వేలు

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని కొడవటంచ లక్ష్మి నరసింహస్వామి జాతర వేలం ఆదాయం 21లక్షల15వేల రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో ఎస్ మహేష్ తెలిపారు. సోమవారం లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో మార్చి 9 నుంచి16 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు జాతర, జాతర తదుపరి సంవత్సరం గాను వివిధ వేలం పాటలు నిర్వహించగా కొబ్బరికాయలు, పూజ సామాగ్రి, కొబ్బరి ముక్కలు పోగు చేసుకోను హక్కు, లడ్డు, పులిహర అమ్ముకోను హక్కు మొదలగు హక్కు) గాను కొబ్బరికాయలకు 9,01,000, కొబ్బరిముక్కలకు 1,38,000, లడ్డు పులిహెూర పలహారంలకు 8,50,000, పూలదండలకు 50,000, బొమ్మలు 1,01,000, స్వీట్ షాప్‌కు 50,000, నూనె గురుగులకు 25,000, మొత్తం 21,15,000 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ-ధర్మాదాయ శాఖ స్పెషల్ ఆఫీసర్ శేఖర్ ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేశానికి రోల్ మోడల్‌గా ములుగు కంటైనర్ పాఠశాల

సీతక్క చేసిన కృషికి కాంగ్రెస్ అధిష్టానం ప్రశంసా

నవతెలంగాణ-ములుగు



ములుగు నియోజకవర్గంలోని బండారుపల్లిలో మంత్రి సీతక్క కంటైనర్ పాఠశాలను ఏర్పాటు చేశారు. ములుగులోని అటవీ ప్రాంతాలు, మారుమూల పల్లెల్లో శాశ్వత భవనాలు సాధ్యం కాని చోట కంటైనర్ పాఠశాలలు, ప్రాథమిక వైద్య కేంద్రాలను ఏర్పాటు చేస్తూ ములుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తున్నారు మంత్రి సీతక్క. ఇప్పటికే రెండు స్కూల్స్, ఒక ఆసుపత్రి ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క చొరవతో కంటైనర్ స్కూల్ విజయాన్ని కాంగ్రెస్ అధిష్టానం 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. ఆటంకాలను అధిగమించి ప్రతి చిన్నారికి విద్యనందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం అంటూ ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రత్యేకించి ఆదివాసి గూడెంలో సీతక్క చొరవతో విరబూసిన విద్య హక్కు చట్టం అంటూ కాంగ్రెస్ హై కమాండ్ కితాబు ఇచ్చారు.

కనుల పండువగా విగ్రహ ప్రతిష్ఠాపన

-హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామంలో మూడు రోజులగా శ్రీసీతా రామాంజనేయ వేణుగోపాలస్వామి, బొడ్రాయి, పోచమ్మ, పెద్దమ్మతల్లి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవోపేతంగా కనుల పండువగా నిర్వహిస్తుండటంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సోమవారం ఉదయం వేద పండితులు ప్రత్యేక పూజలతో గ్రామస్తుల సమక్షంలో ధ్వజ స్థంభాన్ని ప్రతిష్ఠించగా భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య



నారాయణరావు హాజరు కాగా ముందుగా ఎమ్మెల్యేకు అర్చకులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ శ్రీసీతారామ ఆంజనేయ వేణుగోపాలస్వామి, పోచమ్మ పెద్దమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు హనుమంతరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పిన్నింటి శ్రీనివాస్‌రావు, సూరినేని తిరుమల్‌రావు, నడిపెల్లి మధుసూదన్‌రావు, దాసరి రవీందర్, పిన్నింటి మాధవరావు, మొకిరాల తిరుపతిరావు, ఊర నవీన్‌రావ్, దాసరి సంపత్, కోల రవీందర్, కోల మోహన్, అడుప సారంగం, దుగ్గిశెట్టి పున్నం చందర్, బలుగూరి బాబురావు, గౌడ శీను, బలుగూరి శ్రీనివాస్‌రావు, ముదురు కోళ్ల విద్యాసాగర్, పిన్నింటి మణిదీప్‌రావు, కోల మోహన్, మావురపు యాదగిరి, రాసమల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

ఇసుక అక్రమ రవాణాపై నిరంతర పర్యవేక్షణ

భూపాలిపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-మహదేవపూర్

అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమ రవాణాపై నిరంతర పర్యవేక్షణ, ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం మహదేవ్‌పూర్ మండలం బొమ్మాపూర్ ఇసుక క్వారీతో పాటు కాటారం మండలం మద్దులపల్లి చెక్ పోస్టను ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా క్వారీలో గల ఇసుక నిల్వలపై ఆరా తీసి, క్వారీ



ఆఫీసులో ఉన్న రికార్డు పుస్తకాలను పరిశీలించారు. క్వారీలో ఎలాంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యస్థానం లాంటి ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తోందని, ఇప్పటికే అనేక ప్రాంతాల్లో దాడులు చేసి, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పి తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ చట్టం, మైన్స్ అండ్ మినరల్స్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతంలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని తెలిపారు. ఎస్పీ వెంట మహదేవపూర్ సిఐ రామచంద్రరావు, ఎస్సై కే పవన్ కుమార్ తదితరులున్నారు.

కేటీపీపీలో విద్యుత్ సౌధ గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-గణపురం

అర్టిజన్ కార్మికులను క్రమబద్ధీకరించి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 20న టీవీఏసి జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు సోమ వారం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కేటిపిపి ఆవరణలో కన్వీనర్ బీరెల్లి రాజు ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా



డుతూ ఆవిష్కరణ పోస్టర్ కన్వీనర్ బీరెల్లి రాజు ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా అర్టిజన్ కార్మికులకు బ్రిటిష్ పాలనలో ఉన్న ఒక విభిన్నమైన పేరు ఆర్టిజన్‌గా పెట్టి వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదం మళ్లీ జరగకుండా ఉండాలంటే ఫిబ్రవరి 20చలో హైదరాబాద్ కార్యక్రమానికి కెటిపిపిలో ఉన్న 800మంది ఆర్టిజన్ కార్మికులు తప్పకుండా హాజరై జరిగిన అన్యాయాన్ని చాటి చెప్పాలన్నారు. ఆర్టిజన్ కార్మికులను ఏపీఎస్‌సిబి రూల్స్ వర్తించేలా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జి. మణిరత్నం, టియుఈఈయు సిఐటియు జెన్‌కో సెక్రటరీ చిలువేరు మల్లయ్య, అర్జిజన్ నాయకులు బొమ్మకంటి రాజేందర్, మోహన్ విజన్‌రావు, అనిల్, విజేందర్, ధర్మారావు, గోపి, రజనీకాంత్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

నిపుణులతో విద్యార్థులకు కంటి పరీక్షలు

జిల్లా వైద్య అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్

నవతెలంగాణ-భూపాలపల్లి

నిపుణులతో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహి స్తున్నామని, ఫిబ్రవరి 17 నుంచి



25తేదీ వరకు 8రోజుల పాటు కార్యక్రమం కొనసాగనున్నట్లు తెలిపారు. ఆర్.బి.ఎస్.కె, టీం ద్వారా ఫేస్ 1, ఫేస్ 2లో 5నుండి 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు కళ్ల స్క్రీనింగ్ చేసి కంటి సమస్యలతో బాధపడుతున్న పిల్లలు 750మందిని గుర్తించినట్టు తెలిపారు. సోమవారం డైక్ సెంటర్‌లో 82మంది విద్యార్థులకు ఆప్తమాలజిస్ట్ డాక్టర్ రాహుల్ కంటి పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ రాజ్ కుమార్, పిఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, పారామెడికల్ ఆప్తాలమిస్టులు, ఆర్.బి.ఎస్.కె సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో రెండో ఎస్ఐ లాలూనాయక్ ఆధ్వర్యంలో సోమవారం వాహనాలు తనిఖీ చేశారు. హెల్మెట్ బండి కాగితాలు లేని వాహనాలపై ఫైన్‌లు వేశారు. ఈ సందర్భంగా లాలునాయక్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాలకు కాగితాలు లేకుంటే సీజ్ చేస్తామని హెచ్చరించారు. వాహనదారులకు లైసెన్స్ తప్పకుండా ఉండాలన్నారు.

మిర్చికి క్వింటాల్‌కు రూ.25వేలు మద్దతు ధర ఇవ్వాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారి రవికుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి పంటనునాపేడ్, మార్క్‌ఫైడ్ ద్వారా కొనుగోలు చేయాలని, క్వింటా మిర్చికి 25,000 మద్దతూ ధర ఇవ్వాలనీ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారి రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పసర సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో తుమ్మల వెంకటరెడ్డి అధ్యక్ష వహించగా రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మిర్చి పంటకు క్వింటాకు 25వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాపేడ్, మార్క్ ఫైడ్ సంస్థల ద్వారా మిర్చి పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 25వేల ఎకరాలలో మిర్చి సాగు చేస్తున్నారని, తామర పురుగు, తెగుళ్ల, వాతావరణంలో వస్తున్న మార్పులు, నకిలీ విత్తనాలు, పురుగు, ఎరువు మందులు నకిలీలతో రైతుల పంటకు తీవ్ర నష్టం చేస్తుంటే, మరోవైపు పంటకు సరైన గిట్టుబాటు ధర లేక మిర్చి రైతులు ఆర్థికంగా కుంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెలలో మిర్చి ధర 12నుండి13వేల రూపాయలు పలుకుతూండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ఒక్కొక్క ఎకరానికి రెండు నుంచి మూడు లక్షల రూపాయలు పెట్టుబడులు అవుతున్నాయని, ఈ ధరకు అమ్మితే పెట్టుబడులు కూడా రావని రైతులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటి వరకు మార్కెట్ రెట్లపై ప్రభుత్వం స్పందించక పోవటంతో దిక్కుతోచని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు రైతుభరోసా కింద రుణమాఫీలు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని ఇతర దేశాల ఎక్కుస్పోర్ట్ చేసేవిదంగా కృషి చేసి, తగిన గిట్టుబాటు ధర కల్పించేదుకు పునుకోవాలని, ప్రభుత్వం చర్య తీసుకొని రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమన్నారు.ఈ సమావేశం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, నాయకులు రత్నం రాజేందర్, కొప్పుల రఘుపతిరావు, పొదిల చిట్టిబాబు, గ్యానం వాసు, ఎండీ దావుద్, మల్లారెడ్డి, గొంది రాజేష్, అగిరెడ్డి, చిరంజీవి, జేరిజ్జరీ దామోదర్, బచ్చల సౌమ్య, జాగాటి చిన్న, గుగ్గిళ్ల దేవయ్య, నరసింహచారి పాల్గొన్నారు.

మహారాష్ట్ర-తెలంగాణ-చత్తీస్‌గడ్

సరిహద్దు ప్రాంతంలో జిల్లా కలెక్టర్ పర్యటన

హాస్టల్, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశీలన

విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు పంపిణీ

ఇచ్చంపల్లి ప్రాజెక్టును పరిశీలించి అధికారులను వివరాలు అడిగితెలుసుకున్న కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-పలిమెల



మహారాష్ట్ర-తెలంగాణ-చత్తీస్‌గడ్ సరిహద్దు ప్రాంతమైన పలిమెల మండలంలోని ముకునూరులో సోమవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ పర్యటించారు. ఈ సందర్భంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, హాస్టల్‌ను సందర్శించి పరిశీలించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. తిమ్మేటిగూడెంలలో ఆశ్రమ పాఠశాల, ఎంపీపీఎస్, అంగన్‌వాడీ కేంద్రం, గ్రంథాలయం పరిశీలించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల విధులు, మధ్యాహ్న భోజనం, మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు, పెన్సిల్స్, పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని పరిశీలించి గ్రంథాలయానికి అవసరమైన ర్యాక్స్, కుర్చీలు, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు ఏర్పాటు చేస్తానని చెప్పారు. అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరగా, సంక్షేమ అధికారి ద్వారా ప్రతిపాదనలు పంపాలని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పాఠశాల విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకన్నారు. డిజిటల్ క్లాసును పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్య అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలించారు. అంతకు ముందు నీలంపల్లి వద్ద బ్రిటిషర్లు నిర్మించిన ఇచ్చంపల్లి ప్రాజెక్టును పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపీ ఓ ప్రకాష్ రెడ్డి, సీడీపీఓ రాధిక, ఏపీఎం సునీత పంచాయతి కార్యదర్శి వినయ్ కృష్ణ పాల్గొన్నారు.

మేడారంలో 3197మందికి వైద్య సేవలు అందించాం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు

నవతెలంగాణ-ములుగు



సమ్మక్క-సారలమ్మ మినీ జాతరకు వచ్చిన 3197భక్తులకు ఉచిత వైద్య సేవలు అందించామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు, సిబ్బందితో మినీ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఉచిత వైద్య శిబిరాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు సోమవారం సమీక్ష నిర్వహించారు. జనవరి 26 నుండి ఫిబ్రవరి 16వరకు మినీ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు టీటీడీ కళ్యాణ మండపం మేడారం, బస్టాండ్, జంపన్న వాగు, బయ్యక్కపేట, కొండాయి, ఐలాపూర్లలో నిర్వహించామని, జాతరకు వచ్చిన 3197 భక్తులకు ఉచిత వైద్య సేవలు అందించామని తెలిపారు. ఇందులో 602 మంది ఇన్ పేషెంట్‌గానూ, తలలు పగిలిన వారికి, తేనెటీగలు పుట్టిన వారికి, తేలు కుట్టిన వారికి, కోతులు, కుక్కలు కరిచిన వ్యక్తులకు, అస్తమా, మధుమేహము, హైపర్ టెన్షన్, వాంతులు విరోచనాలు, జ్వరం, ఇతర ఇబ్బందులతో వచ్చిన భక్తులకు వైద్య ఆరోగ్య సేవలు అందించామని తెలిపారు. మేడారంలో చికెన్, మటన్ షాపుల నిర్వాహకులకు కోళ్ల, గొర్రెల వ్యర్థాలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం చేసే సిబ్బందితో శుభ్రం చేయాలని, కోళ్ల, గొర్రె మాంసాలపై, తినుబండారాలపై ఈగలు వాడకుండా కవరుతో కప్పయాలని వైద్య సిబ్బందితో అవగాహన కల్పించామని తెలిపారు. ఈ సందర్భంగా మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో నిరంతర వైద్య సేవలతో, సమన్వయంతో కలిసి పనిచేసిన, డిప్యూటీ డిఎంహెచ్వోలు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్కు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులకు, ఫార్మసిస్టులకు డాటా ఎంట్రీ ఆపరేటర్స్ కు, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ గోపాల్‌రావు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్, కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ పూర్ణ సంపత్‌రావు, డెమో సంపత్, ఎస్ఓ స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ములుగు



టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలు రాజు అధ్యక్షతన సోమవారం జరిగిన టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా డైరీ, క్యాలెండర్ 2025 ఆవిష్కరణ కార్యక్రమం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎం సంపత్‌రావు హాజరై డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. నాలుగో తరగతి ఉద్యోగుల క్యాలెండర్, మహిళా విభాగం కాలెండర్‌ను కూడా ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో ములుగు జిల్లా ఉద్యోగులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, ములుగు జిల్లా అభివృద్ధిలో వారి పాత్ర కషి అమోఘమని కొనియాడారు. చిన్న స్థాయి ఉద్యోగి నుండి అధికారుల వరకు చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని పనిచేస్తేనే సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతాయని తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో టీఎన్జీవోస్ యూనియన్ ముఖ్య భూమిక పోషిస్తున్నదని, ఉద్యోగులకు ఏ చిన్న సమస్య వచ్చినా సంఘం నాయకులు తమ దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు. జిల్లా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించినందుకు, వారు సంఘం మీద చూపిస్తున్న అభిమానానికి, యూనియన్ కార్యక్రమాలకు భవనాన్ని కేటాయించడం కొత్త భవనానికి నిధులు మంజూరు చేసినందుకు కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, అసోసియేట్ అధ్యక్షులు భూక్య లాల్ నాయక్, కోశాధికారి ఏ కుమారస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు వారి నూతన కార్యవర్గ సభ్యులు, నాలుగు యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, ఫోరం అధ్యక్ష కార్యదర్శులు నాలుగవ తరగతి, అంగన్వాడీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణబాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



న్యాయ సహాయం కోసం ప్రజలు జిల్లా న్యాయసేవాధికార సంస్థ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, పి. నారాయణబాబు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో లీగల్ అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించడం కోసం ఏర్పాటు చేసిన మొబైల్ వ్యాన్‌ను ప్రధాన న్యాయమూర్తి సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ... అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందిచడానికి న్యాయసేవాధికార సంస్థ అండగా ఉంటుందని తెలిపారు. మార్చి 8న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ మార్గం ద్వారా పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేసుకోవాలని కక్షిదారులకు సూచించారు. పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు,కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని తెలిపారు.రాజీమార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని మనస్సులో నాటుకొని సోదర భావంతో జీవించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి,న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. రామచంద్రరావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్,డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ అక్షయ, అసిస్టెంట్ చీఫ్ లీగల్‌ఎయిడ్ జి. ప్రియాంక, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

యంగ్ జీనియస్' అవార్డులో 'దిడ్డి అనమిక' ఉత్తీర్ణత

నవతెలంగాణ-తాడ్వాయి



ప్రముఖ సామాజిక సేవా సంస్థ 'సుచిరిండియా ఫౌండేషన్' 32వ సర్ సివి రామన్ టాలెంట్ సెర్చ్ పరీక్షను జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ పాఠశాలల్లో నిర్వహించింది. అందులో భాగంగా కాటాపూర్ గ్రామానికి చెందిన హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం తేజస్వి, హై స్కూల్ ఎర్రగట్టు గుట్ట హైస్కూల్లో చదువుతున్న దిడ్డి మోహన్ రావు-నాగమణిలో కుమార్తె "అనమిక" జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, "సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డు' సాధించారు. ఇందులో భాగంగా సోమవారం సుచిండియా నిర్వాహకులు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సుచిన్యా ఫౌండేషన్ నిర్వాహకులు లయన్ కిరణ్ మాట్లాడుతూ గత 30ఏండ్లుగా అవార్డు అందజేయడంలో చాలా సంతోషంగా ఉందన్నారు. సుచిరిండియా ఫౌండేషన్ పాఠశాల విద్యార్థులు దాగి ఉన్న ప్రతిభను గుర్తించి అవార్డులు, రివార్డులతో వారిని ప్రోత్సహించడంలో ముందంజలో ఉంటుందన్నారు. తొమ్మిదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన దిడ్డి అనమికను మండల ప్రముఖులు ప్రశంసలు తెలిపారు.

బహుళజాతి మొక్కజొన్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

-తహశీల్దార్‌కు రైతుల వినతి

నవతెలంగాణ-వెంకటాపురం

రైతులను మోసం చేస్తున్న బహుళ జాతి మొక్కజొన్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని బర్లగూడెం, మొరుమూరు, మరికాల, రాచపల్లి, పాత్రపురం పంచాయతీల మొక్కజొన్న బాధిత రైతులు సోమవారం తహసీల్దార్ లక్ష్మీరాజయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. హైటెక్ మొక్కజొన్న సీడ్ వేసి వాజేడు, వెంకటాపురం మండలాల రైతులు దారుణంగా నష్టపోయారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి



ఆవేదన వ్యక్తం చేశారు. అధిక దిగుబడులు వస్తాయని అమాయక రైతులతో ఒప్పంద వ్యవసాయం చేయిస్తున్నారని అన్నారు. దీంతో దిగుబడి రాక రైతులు ఇబ్బందులు పడుతున్నాని అన్నారు. ఎకరానికి లక్షయాభై వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ప్రధానోపాధ్యాయులు ఎండీ సర్వర్ అహ్మద్

నవతెలంగాణ-ములుగు

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోగల నర్సింగాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎండీ సర్వర్ ఆధ్వర్యంలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులై ఒకరోజు పాఠశాల నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించడం అభి



నంద నీయమని అన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వర్‌అహ్మద్ విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీయాలనే సంకల్పంతో విద్యార్థులను విద్యార్థులతో విద్య బోధన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎండి సర్వర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల బోధన శ్రమను గుర్తించాలని ఒకరోజు పాఠశాల నిర్వహణ చేసిన విద్యార్థులు అభినందనీయులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓగా పొలం రిషి, ఎంఈఓగా సహజ్, ప్రధానోపాధ్యాయులు కోట సంజన, తెలుగు ఉపాధ్యాయులుగా అక్షిత, సాంబలక్ష్మి ,ఇంగ్లీషు ఉపాధ్యాయులుగా పార్థివ్ , సర్వేష్ మని, గణితం ఉపాధ్యాయులు రితిక, విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ సర్వర్‌అహ్మద్, ఉపాధ్యాయులు ఎం సుమన్, అంగన్వాడి టీచర్ ఎర్రబెల్లి సరోజన తదితరులు పాల్గొన్నారు.

అరుణ కుటుంబానికి అండగా ఉంటాం

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బందెల అరుణ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ హామీ ఇచ్చారు. సోమవారం చల్వాయి గ్రామంలో అరుణ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ



కార్యకర్తలకు ఎక్కడ ఎలాంటి చిన్న ఆపద వచ్చిన ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, కార్యకర్తల కష్టార్జితమే నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అధికారమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, మాజీ ఎంపీటీసీలు గుండేబోయిన నాగలక్ష్మి-అనిల్ యాదవ్, చాపల ఉమాదేవి-నరేందర్‌రెడ్డి, పొన్నం సాయి, చిక్కుల వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

కంటి సమస్యలున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు

జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్వర్

నవతెలంగాణ-ములుగు

కంటి సమస్యలున్న స్కూల్ విద్యార్థులకు ఒక్కొక్క రోజు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించాలని జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్



తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా స్కూల్ కంటి పరీక్షలను ఆర్బిఎస్కే ప్రోగ్రాం ఆర్బిఎస్కే కార్యక్రమం ద్వారా సోమవారం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ములుగు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ గుర్తించిన కంటి సమస్యలున్న స్కూల్ విద్యార్థులను నిర్దిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకొని, ప్రణాళికయుతంగా ఒక్కొక్క రోజు 100మంది విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు ప్రధాన ఆస్పత్రి కంటి వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ,డాక్టర్. ఆఫ్రిన్, ఆప్తల్మిక్ ఆఫీసర్స్ తిరుపతి, గోపాల్‌రెడ్డిలు స్కూల్ విద్యార్థులకు ఐ,రీ- స్క్రీం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్. నరహరి ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్. శ్రీనివాస్, డాక్టర్. వెంకటేష్ డాక్టర్. నవీన్, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
మంగళవారం | ఫిబ్రవరి 18, 2025 | www.navatelangana.com

బోదకాలు వ్యాధిని నిర్లక్ష్యం చేయవద్దు



నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్

బోదకాలు వ్యాధిని నిర్లక్ష్యం చేయొద్దని వైద్యఆరోగ్య శాఖ జిల్లా ఉప వైద్యాధికారి సుధీర్ సూచించారు. ఉన్నతశ్రేణి సామాజిక ఆరోగ్య కేంద్ర పరిధి శివునిపల్లి ఉప ఆరోగ్యకేంద్రంలో సోమవారం బోదకాలు నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోదకాలు వ్యాధిగ్రస్తులకు ఉచిత కిట్లు పంపిణీ చేశారు. బోదకాలు వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలని అన్నారు. అనంతరం ఎంఎండిపి కిట్లు అందించి, వాడే విధానం గూర్చి వివరించారు. ఈకార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాజనార్ధన్, సీహెచ్‌ఓ వెంకటస్వామి, సబ్ యూనిట్ అధికారి శేషయ్య సూపర్ వైజర్లు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు

- వారం రోజులుగా డ్రాప్‌బాక్స్ తెరవని అధికారులు



నవతెలంగాణ-పాలకుర్తి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాలకుర్తి బ్రాంచ్ అధికారులు ఖాతాదారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన కొండపర్తి విష్ణుమూర్తి తెలిపారు. సోమవారం విష్ణుమూర్తి మాట్లాడుతూ తన పేరున ఉన్న చెక్ ను ఈనెల 10న డ్రాప్ బాక్సులో వేశానని తెలిపారు. బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా వారం రోజులుగా డ్రాప్ బాక్స్ ఓపెన్ చేయలేదని, చెక్కులన్నీ డ్రాప్ బాక్సులు ఉన్నాయని అన్నారు. డ్రాప్ బాక్స్ ఓపెన్ చేసి ఖాతాదారుల ఖాతాల్లో డబ్బులను జమ చేయాల్సి ఉండగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ఖాతాదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే బ్యాంక్ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి, ఇలాంటి సమస్యలు పునరావతం కాకుండా చర్యలు చేపట్టాలని ఖాతాదారులు కోరారు.

ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

మహాశివరాత్రిని పురస్కరించుకొని ఈ నెల 25 నుండి మార్చి ఒకటి వరకు జరిగే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు. సోమవారం ఆలయ పరిసర ప్రాంతాల్లో చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాదిమంది భక్తులు బ్రహ్మోత్సవాలకు హాజరవుతారని తెలిపారు.

భక్తుల సౌకర్యార్థం ఆలయ సమీపంలో ఎలాంటి చెట్లు లేకుండా పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల పార్కింగ్ కోసం చెట్లను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దూలం పవన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-డెస్క్

మండలం కొన్నే గ్రామానికి చెందిన బడకోలు రమేష్ రెడ్డి అనారోగ్యంతో మతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అత్యక్రియల గాను రూ.5 వేల ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం అందించినందుకు గాను కోడూరు శివకుమార్ గారిని గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు ఉమ్మెత్తలా అనంతరెడ్డి వంచ కిష్టారెడ్డి పంచలింగారెడ్డి బడకోలు లింగారెడ్డి ఉప్పల్ రెడ్డి లింగాల శ్యాంసుందర్ రెడ్డి మల్లారెడ్డి మైపాల్ రెడ్డి క్రాంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బాలరాజు గౌడ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జోన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా యశ్వంతాపూర్ - చీటాకోడూర్ ఎంపీటీసీ, యశ్వంతాపూర్ మాజీ సర్పంచ్ మెరుగు బాలరాజు గౌడ్ ను నియమిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ కోసం, ప్రజల కోసం కష్టపడ్డ వారందరికీ పదవులు లభిస్తాయని, రాజకీయాల్లో ప్రజాసేవ కోసమే పనిచేయాలని కొమ్మూరి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రతి కార్యకర్త, నాయకులు కీలకంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మెరుగు బాలరాజు గౌడ్ మాట్లాడుతూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తనను నియమించడం పట్ల డీసీసీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గం ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు, అలాగే సహకరించిన మండల అధ్యక్షులకు, జిల్లా ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తన నియామకం పట్ల పార్టీ విధేయుడిగా, పార్టీ కార్యక్రమాలు, పథకాలు అందే విధంగా తన వంతు బాధ్యతను నిర్వహిస్తానన్నారు.

మాదిగ మేధావుల సదస్సుకు హాజరైన దొమ్మటి

నవతెలంగాణ-పరకాల



హైదరాబాద్‌లో తాజ్‌హోటల్లో ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సిం హ ఆధ్వర్యంలో జరుగుతున్న మాదిగ మేధావుల సదస్సుకు పరకాల వాసి టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఎస్సీ మాదిగ లకు 9శాతం రిజర్వేషన్ ఇచ్చిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపి మంత్రి రాజనర్సింహను గజమాలతో సత్కరించారు.

గణిత ప్రతిభ పరీక్షలో ఓయాసిస్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ (ఎస్ఆర్ఎఫ్) నిర్వహించిన గణిత టాలెంట్ టెస్టులో స్టేషన్ ఘనపూర్ ఓయాసిస్ పాఠశాలలో 8వ తరగతి కె.చరణ్, 3వ తరగతి పి. సాద్విన్ రెడ్డి, ఎం. నోమాన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించగా, 10వ తరగతి జి. హాసిని, 8వ తరగతి కె.శివ, 7వ తరగతి పి. ఐశ్వర్య, 6వతరగతి పి. శ్వేధన్ రెడ్డి, సీహెచ్. మహధ్య జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పి. సతీష్ రెడ్డి సోమవారం తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియం వేదికగా జరిగిన కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రతాప రెడ్డి, హెచ్ఎస్ కె రిజిస్టార్ రామచందర్, ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి చేతులమీదుగా అవార్డులను అందుకున్నారు. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి, ఉపాధ్యాయులు కమలాకర్, రవీందర్, కీర్తి ప్రసాద్, శ్రీలత, స్రవంతి, షకీరా, అర్చన, తదితరులు విద్యార్థులను అభినందించారు.

ఉపాధిహామీ పనుల్లో తప్పులు చేస్తే కఠినచర్యలు

- తప్పులు చేసిన వారికి శిక్ష తప్పదు
- పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- జనగామ డిఆర్‌డిఏ ఏపీడి చంద్రశేఖర్



నవతెలంగాణ-పాలకుర్తి

ఉపాధిహామీ పనుల్లో 2023-24 ఆర్థిక సంవత్సరంలో పాలకుర్తి మండలంలో రూ.6.18 కోట్లతో పనులు చేపట్టారని డి ఆర్ డి ఓ ఏపీడి చంద్రశేఖర్ తెలిపారు. ఉపాధి హామీ పనులపై మండల స్థాయి సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోగల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. సోమవారం సామాజికతనిఖీ కార్యక్రమం అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధి హామీలు మండలంలో చేపట్టిన రూ.6.18 కోట్ల నిధుల్లో రూ.82 లక్షల 75 వేల 339 మెటీరియల్ కు ఖర్చు చేశామని తెలిపారు. రూ.5కోట్ల35 లక్షల,29 వేల 436లు కూలీలకు కేటాయించామన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి, ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని సూచించారు. 2023-24 ఉపాధి హామీ ఆర్థిక సంవత్సర పనుల్లో రూ.1.50 లక్షలు రికవరీ తో పాటు జరిమాన విధించామన్నారు. రూ.1.50 వేల జరిమాన, రికవరీలో ఇద్దరు ఈసీలు, ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్లు, 12 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు, 20 మంది పంచాయతీ కార్యదర్శులు ఉన్నారని తెలిపారు. రికవరీతోపాటు జరిమానా సొమ్మును వెంటనే చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఒక్కో గ్రామం నుండి ఉపాధి హామీ పనులపై నివేదికను ప్రవేశపెట్టారు. ఉపాధి హామీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించని అధికారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.

ఉపాధి హామీ పనులకు హాజరైన కూలీల వివరాలను మస్టర్లలో సక్రమంగా పొందుపరచాలని ఆదేశించారు. చేసిన పనుల కొలతలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. పనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సామాజిక తనిఖీ నివేదికలో బలి పశువులు అవుతారని తెలిపారు. పనులను మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఎస్‌టిఎం దత్తు, క్వాలిటీకంట్రోల్ అధికారి రాజవర్ధన్ రెడ్డి, ఎంపీఓ రవీందర్, ఏపీవో అంబాల మంజుల, ఎస్ఆర్‌పీ గంగరాజు లతోపాటు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపునకు చెక్‌డ్యాంల ఏర్పాటు

- రూ. 31 కోట్లతో ఆరు చెక్‌డ్యాంలు మంజూరు
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



భూగర్భ జలాలను పెంపొందించి, రైతులకు సరిపడా సాగునీరు అందించేందుకే పాలకుర్తి నియోజకవర్గంలో చెక్ డ్యాములను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి రూ.31 కోట్లతో 6 చెక్ డ్యాములను మంజూరు చేస్తూ భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మంజూరు ఉత్తర్వులను సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి రూ.31 కోట్లతో ఆరు చెక్ డ్యాములను మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

పాలకుర్తి నియోజకవర్గం లోని పాలకుర్తి మండలానికి మూడు, కొడకండ్ల మండలానికి రెండు, తొర్రూర్ మండలానికి ఒకటి చొప్పున చెక్ డ్యాములను మంజూరు చేశామని తెలిపారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. చెక్ డాంల నిర్మాణంతో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. నియోజకవర్గంలో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా చివరి ఎకరా వరకు సాగునీరు అందించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. చెక్ డ్యాముల నిర్మాణాలతో సాగునీటి సమస్య తీరబోతుందని తెలిపారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

- స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ డిఎస్.వెంకన్న

నవతెలంగాణ-పాలకుర్తి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 25 నుండి మార్చి ఒకటి వరకు జరిగే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో బిఎస్ వెంకన్న అధికారుల ను ఆదేశించారు. సోమవారం సోమన్న ఆలయాన్ని సందర్శించి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో డిఎస్ వెంకన్న మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. త్రాగునీటి ఏర్పాట్లతోపాటు స్నాన ఘట్టాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. చలువపందిళ్ళ ఏర్పాట్లను సరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈనెల 22 వరకు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.



ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, ఆలయ సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆర్ ఐ రాకేష్, అర్చకులు దేవగిరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారికి డీటీఎఫ్ డిమాండ్‌ల నోటీసు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇప్ప రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి దివాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు చొక్కయ్య గౌడ్ కార్యదర్శి యాదయ్య తదితరులు సోమవారం డిఈఓకు ఆందోళన నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి మండలం గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జి.వెంకటేశ్వర్ల స్కూల్ అసిస్టెంట్ సస్పెన్షన్‌ను ఎత్తివేసి పునర్నియామకం చేయకుండా 3 నెలలుగా కాలయాపన చేస్తున్నారనీ, బత్తిని ఛొక్కయ్య గౌడ్ ప్రధానోపాధ్యాయులు ఉద్యోగ విరమణ పొంది ఐదు నెలలు గడుస్తున్నా పెన్షన్ ప్రపోజల్ పంపించకుండా కాలయాపన చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ గుర్తింపు లేకున్నా సంఘ బాధ్యులు ప్రత్యేక ఆకస్మిక సెలవులు వాడుకుంటున్న పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను పంపించాలని పాఠశాల విద్యాసంచాలకులు ఆదేశించి నెలలు గడుస్తున్నా వివరాలు పంపించకుండా, ఒక ఉద్యోగిని కాపాడడానికి డి ఇ ఓ ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారిగానున్న ఎ డి నే ప్రస్తుత డీఈవో సమాచార హక్కు చట్టం కింద అడిగిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్ చెప్పినా ఇవ్వకుండా దాటవేస్తూ సమాచార హక్కు చట్టాన్ని నీరుగారిస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా చాలాకాలంగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యల్ని పరిష్కరించకున్నట్లయితే డిఈఓ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని వారు డిఈఓకు నోటీసు ఇచ్చారు.

కోళ్లఫారం అనుమతులు రద్దు చేయాలని అదనపు కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని రంగరాయగూడెం గ్రామంలో ఎస్సీకాలనీ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా లేయర్ కోళ్లఫామ్ అక్రమ నిర్మాణం చేపడుతున్నారని, తక్షణమే నిలిపివేయాలని, సంబం ధిత అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, జనసేన పార్టీ నియో జకవర్గ ఇంచార్జీ గాదె పృథ్వి ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్ ఠాకూర్‌లను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గాదె పథ్వి మాట్లాడుతూ దళితవాడకు సమీపాన జనావాసాలకు కొద్దిపాటి దూరంలో నిబంధనలకు విరుద్ధంగా కోళ్ల ఫాం నిర్మించడం చట్ట విరుద్ధమన్నారు. పక్కనే ఉన్న చెరువు కుంట తూము పూడిచి,కట్టను బలహీనపరిచి కోళ్ల ఫామ్ నిర్మాణం చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరినట్లు పేర్కొన్నారు. గ్రామస్తులతో కలిసి నిర్మాణస్థలాన్ని పరిశీలించి సమస్య తీవ్రత స్థాయిని పరిశీలించినట్లు తెలిపారు. గ్రామస్తులు పలుమార్లు మండల అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ బిఎమ్ రాష్ట్ర అధ్యక్షులు గాదెపాక అనిల్ కుమార్, సామాజికవేత్త గజ్జి దయాకర్, గ్రామస్తులు రడపాక రంజిత్ కుమార్, కళ్యాణ్, జిల్లపెల్లి శ్రీను, ప్రభాకర్, తాటికాయల రంగయ్య, మంద రాజశేఖర్, సోమ మల్లయ్య, గొట్టే భాస్కర్, ప్రశాంత్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-డెస్క్

బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు గురువారం జనగామలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత కేసిఆర్ జన్మదినం సందర్భంగా జనగామ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో బీఆర్ఎస్ జనగామ పట్టణ కార్యకర్తలు, శ్రేణులతో పాటు రక్తదానం చేసిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు ఎండి మాజీద్ అనంతరం జనగామపట్టణం 22వ వార్డులో బీఆర్ఎస్ మైనార్టీ నాయకులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. అనంతరం స్థానిక అంబేద్కర్ ఆర్టీసీ చౌరస్తాలో కేక్‌కట్ చేసి పలువురికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన ఉద్యమ నేత కేసిఆర్ తెలంగాణ ప్రజలకు కష్టాల్లో ఎప్పటికీ వెన్ను దండుగా ఉంటారన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఛైర్మన్ పోకల జీమున బిఆర్ఎస్ మహిళా నాయకురాలు ప్రేమలత రెడ్డి, పగిడిపాటి సుధా సుగుణకర్, మాజీ మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు మసి ఉర్ రెహమాన్, మైనారిటీ అధ్యక్షులు సలీం, మైనారిటీ నాయకులు సయ్యద్ జహంగీర్, గులాం, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో గల బిఆర్ఎస్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కెసిఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కను నాటారు. కెసిఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, సంయుక్త కార్యదర్శి దొంతమల్ల గణేష్, కారుపోతుల వేణు, మల్యాల పరశురాములు, ఎడవెల్లి కష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు స్టేషన్ ఘనపూర్ లో రెయిన్‌బో జిమ్ నిర్వాహకులు మాస్టర్ గుర్రం శ్రీనాథ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంత అభివద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. భగవంతుడి ఆశీర్వాదంతో నిండు నూరేళ్ల చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రవి, రాజు, అనిల్, చందు, సిద్దు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : పోరాటాల గడ్డపై ఉద్యమించిన వీర పుత్రుడు స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ వీరుడు బంగారు తెలంగాణ స్థాపికులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్, రాజు ఆధ్వర్యంలోనికేసీఆర్‌జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ముఖ్య అతిథిగా కో-ఆప్షన్ మెంబర్ ఎండి.నజీర్. రైతు కోఆర్డినేటర్ కడారి శంకర్ మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ప్రజలకు అన్ని విధాల సంక్షేమ పథకాలు అందాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రం సహకారం కావడానికి కేసీఆర్ కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు భాష బోయిన అనిల్, అన్న బోయిన సంపత్, అన్నబోయిన శ్యామ్, మాడ రాజ సంతోష్, భాష బోయిన నరేష్, భువనగిరి నాగరాజ్, నలబోయిన రమేష్, పిట్ట నరసయ్య బైరి సత్యనారాయణ, కుంటాల యాకనాథం, సముద్రాల స్వామి, సముద్రాల నరసయ్య, నల్ల తీగల రాజు, నల్ల తీగల నర్సింగం, సోషల్ మీడియా ఇన్చార్జి కాట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పరిష్కరించుకొని సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి బాణాసంచాలు కాల్చి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాము రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేశంగా సతీష్ తో పాటు వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు కాజేసి... కోర్టులు నోటీసులు పంపించి...

- రూ.17 లక్షలు మాయం చేసిన ధర్మసాగర్ వీవోఏ
- ప్రశ్నించిన అధికారులు, సంఘాలకు లీగల్ నోటీసులు

నవతెలంగాణ-ధర్మసాగర్



ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి సెర్ప్‌ద్వారా మహిళా సంఘాలను ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేస్తుంది. తక్కువ వడ్డీకి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించి వారిని ప్రగతి పథంలో నిలపాలని యత్నిస్తుంది. కానీ ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఓ వీవోఏ ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తూ మహిళల పొదుపు, స్త్రీ నిధి రుణాల కిస్తీలను దర్జాగా కాజేసింది. ఇదేంటని ప్రశ్నించిన మహిళ సంఘాల ప్రతినిధులు, అధికారులకు లీగల్ నోటీసులు పంపించడంతో అవాక్కవడం వారి వంతయింది. మా డబ్బులను వీవోఏ కాజేసిందని ఎస్‌హెచ్‌జీ సంఘాల సభ్యులు కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించడంతో ఈ వార్త సామాజికమాధ్యమాల్లో వైరల్‌గా మారింది. మా డబ్బులు మాకు ఇప్పించి న్యాయం చేయాలని మహిళా గ్రామైక్య సంఘాల లీడర్లు సంఘ సభ్యులు తమ గోడులను విన్నవించుకున్నారు. ఈ ఘటనపై గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, మేధావులు, అభ్యుదయవాదులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని విఏఓ (సీఏ) పుట్ట పద్మ దాదాపు 25 గ్రూపులకు సంబంధించిన లావాదేవీలను వారికి తెలియజేయకుండా వారి ప్రమేయం లేకుండా గ్రూపులో చెల్లించాల్సిన స్త్రీనిధి డబ్బులను దాదాపు రూ.17 లక్షల పైచిలుకు డబ్బులను 250 సభ్యుల డబ్బులను కాచేసిందని ఇది ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీ పనులతో కుటుంబాలను పోషించుకుంటూ పొదుపు సంఘాల ద్వారా స్త్రీనిధి ఆర్థికంగా రుణాలను తీసుకొని వాయిదాల్లో ఆ డబ్బులను తిరిగి చెల్లించే క్రమంలో ఈ కష్టకాలంలో ఒక నెల చెల్లించలేని స్థితిలో వచ్చే నెలలో 500 రూపాయల చొప్పున జరమానా చెల్లించడం ఏంటని ప్రశ్నించారు. స్త్రీ నిధి పై అధికారులు ఈ రకంగా వసూలు చేసిన డబ్బులను సంఘల సమక్షంలో ఆడిట్ నిర్వహించగా సుమారు 17 లక్షల పైచీలుకు డబ్బులు జమ కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద ఇందుకు సంబంధించిన డబ్బులను తమ సొంత అవసరాలకు వాడుకొని, వాటిని తిరిగి మూడు దఫాలుగా చెల్లించేదుకు పద్మ ఒప్పుకోవడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి పై అధికారులకు రాతపూర్వకంగా రాసి ఇచ్చారని చెప్పారు. అలాంటిది ఆ డబ్బులకు నాకు ఎలాంటి సంబంధం లేదని, నా ఆస్తులపై సంఘాలకు ఎవరికి ఎలాంటి అధికారం లేదని, ఆమె సంఘాల నలుగురు లీడర్లపై, ముగ్గురు అధికారులపై కోర్టు లాయర్ ద్వారా లీగల్ నోటీసులను జారీ చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. అధికారులపై తప్పుగా లీగల్ నోటీసు పంపించిన సిఏ పుట్ట పద్మను వీవోఏ విధుల నుండి తొలగించాలని మహిళలు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

బయ్యారం పెద్ద చెరువును సందర్శించిన అధికారులు



నవతెలంగాణ-బయ్యారం:
మండలంలోని కోటగడ్డకు అనుకోని ఉన్న బయ్యారం పెద్ద చెరువును సోమవారం ఉమ్మడి జిల్లా పర్యాటక శాఖ ఇన్‌ఛార్జ్ శివాజీ, జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి రాజేంద్ర ప్రసాద్‌లు సందర్శించారు. చెరువు కట్టపై ఉన్న 11వ శతాబ్దం నాటి కాకతీయ శాసనం సందర్శించి చరిత్రను పరిశీలించారు. కట్టపై ఉన్న కట్ట మైసమ్మ, మత్తడి, చెరువు లోతును తెలిపే తూము, చెరువు మధ్యలో వున్నా ఐ లాండ్, పరిశీలించి పర్యటక శాఖ అభివృద్ధికి కావాల్సిన అన్ని సదుపాయలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎకో టూరిజం అభివృద్ధికి అనువైన స్థలంగా గుర్తించి రిసార్టులు, అతిథి గృహాల పర్యాటకులకు ఎంతో ఉపయోగపడుతుందని, తద్వారా జిల్లా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు.

బయ్యారంలో ఉక్కు పరిశ్రమను నెలకొల్పాలి

- తహసీల్దార్‌కు వినతి..



నవతెలంగాణ-గార్ల:
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో భాగంగా విభజన చట్టంలో పేర్కొన్న విధంగా బయ్యారంలో ఉక్కు కర్మాగారం నిర్మించి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టె బోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని సీపీఐ రాష్ట్ర సమితి ఆదేశాల మేరకు సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సజీవకు వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సహాయ కార్యదర్శి రమేష్, పి.నరసింహారావు, భీముడు నాయక్, మాగం లోకేష్, యశ్వంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఛైర్మన్, డైరెక్టర్‌ల పదవీకాలం పొడిగించినందుకు హర్షం..



- ఎంపీ, విప్‌లకు సత్కారం

నవతెలంగాణ-మరిపెడ
తెలంగాణ రాష్ట్రంలో పీఏసీఎస్ చైర్మన్‌ల పదవీకాలం పూర్తి కావడంతో ప్రభుత్వం వారికే మళ్ళీ ఆరు నెలల పాటు పొడిగిస్తూ అవకాశాలు కల్పించడంతో పీఏసీఎస్ చైర్మన్, వరంగల్ డైరెక్టర్ చాపల యాదగిరి రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌లను యాదగిరి రెడ్డి శాలువాతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం డైరెక్టర్లకు, చైర్మన్‌లకు పదవీ కాలం పొడిగించి రైతుకు సేవ చేసే భాగ్యం కలిగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.మరిపెడ పీఏసీఎస్ పరిధిలో పెద్ద మొత్తంలో రైతులకు రుణ సహాయం అందించినట్లు చైర్మన్ యాదగిరిరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటి కొమ్ము యుగంధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు, నాయకులు ఎస్‌కే.అఫ్జల్, గుగులోతు రవి నాయక్, బాష్పంగు రవికాంత్, దంతాలపల్లి నాయకులు బంటునాయక్, నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు
- ఎంజేపీ హాస్టళ్ల ఆకస్మిక తనిఖీ..
- కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



నవతెలంగాణ-గూడూరు
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం మండలంలోని దామరవంచ గ్రామంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్, మట్రిమిట్ట గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టళ్లను (బాలికలు) ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేర్వేరుగా జరిగిన తనిఖీల్లో భాగంగా వసతి గృహంలోని కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, స్టడీరూమ్, టాయిలెట్స్, తరగతి గదులు, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పలు రికార్డులను పరిశీలించారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రిడిన్నర్, మెనూ ప్రకారం పక్కాగా అమలు చేయాలని, నాణ్యమైన ఆహార పదార్థాలను వెంటవెంటనే తయారుచేసి అందించాలని ఆదేశించారు. తర్వాత గదిలోని విద్యార్థులతో మాట్లాడారు. విద్యాసంస్థలలో ఉత్తమ ప్రతిభ కనబరచడానికి ప్రతి సబ్జెక్టుల వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలన్నారు. పిల్లలకు షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వారి యొక్క వ్యక్తిగత వివరాలు, ఆరోగ్య, విద్య విషయాలపై ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలని, వార్డెన్స్, సంబంధిత వెల్ఫేర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం సిద్ధం చేయాలన్నారు. వసతి గృహాల పరిసరాలలో శానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ శ్వేత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరస్వామి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

ఘనంగా.. కేసీఆర్ జన్మదిన వేడుకలు



- వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:
కేసముద్రం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా మహబూబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ నిర్వహించారు. సోమవారం కేసముద్రం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర నియోజకవర్గంలో గ్రామగ్రామాన గులాబీ జెండా ఎగురవేయాలని, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈకార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ నీలం దుర్గేష్, కేసముద్రం మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్, కేసముద్రం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాన్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మోడం రవీందర్‌గౌడ్, గుంజ పోడుపు కొమ్మన్న, మాజీ సర్పంచ్‌లు గంధసిరి సోమయ్య, గణపారపు రమేష్, యనమల ప్రభాకర్, కేసముద్రం టౌన్ అధ్యక్షులు వీరునాయక్, ముత్యాల శివకుమార్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సీనియర్ కార్యకర్తలు, జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి



- సీపీఐ(ఎం)జిల్లా కార్యవర్గ సభ్యులు అలువాల వీరన్న, గునిగంటి మోహన్

నవతెలంగాణ-చిన్నగూడూరు
బీజేపీ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని సీపీఐ (ఎం) మానుకోట జిల్లా కార్యవర్గ సభ్యులు అలువాల వీరన్న, గునిగంటి మోహన్‌లు అన్నారు. సోమవారం నర్సింహులపేట మండలంలో ఉమ్మడి మండలం కమిటీ సమావేశం జరిగింది. ఈసమావేశానికి కొమినేని రామేశ్వరం అధ్యక్షత వహించగా. ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కార్యవర్గ సభ్యులు అలువాల వీరన్న, గునిగంటి మోహన్‌లు మాట్లాడుతూ బయ్యారంలో నాణ్యతమైన ఇనుము లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పడం తెలంగాణకు అన్యాయం చేయడమేనని మండిపడ్డారు. గతంలో కేంద్ర ఉక్కు శాఖామంత్రి వీరేంద్ర సింగ్ తెలంగాణ పర్యటనకు వచ్చినప్పుడు తెలంగాణలో అపారమైన సంపాద ఉందని, దీనిని ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పిన మాటను గుర్తు చేశారు. ఖమ్మం, గార్ల, నేలకొండపల్లి, కరీంనగర్ ప్రాంతాల్లో 1,41,672 వేల ఎకరాల్లో ఖనిజ సంపద ఉందని నిపుణులు తేల్చారని, బయ్యారానికి 180 కిలోమీటర్ల దూరంలో ఛత్తీస్‌గఢ్ బైల జిల్లాలో విస్తీరమైన కనీస సంపద ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అసత్య ప్రచారం ఆపి బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా 30 వేల మందికి పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని, పరోక్షంగా సుమారు మరో లక్ష మందికి ఉపాధి దొరుకుతుందని చెప్పుకొచ్చారు. గతంలో పార్లమెంట్‌లో చేసిన చట్టాన్ని కూడా బిజెపి ప్రభుత్వం అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఉక్కు ఫ్యాక్టరీ కోసం జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువతను కదిలించి పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో సీపీ(ఐ)ఎం మండల నాయకులు బండి శ్రీనివాస్, పయ్యావుల మల్లయ్య, బానోతు సర్వం, కొమ్మినేని వెంకట్రాంనరసయ్య, మందుల యాకుబ్ తదితరులు పాల్గొన్నారు..

ఇస్లాపురం ఆశ్రమ పాఠశాలలో.. కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..



నవతెలంగాణ-బయ్యారం:
మండలంలోని ఇస్లాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాల(వసతి గృహాన్ని) సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన వసతి గృహంలోని కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, స్టడీ రూమ్, టాయిలెట్స్, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో మాట్లాడారు. మెనూ ప్రకారం పక్కాగా అమలు చేయాలని, నాణ్యమైన ఆహార పదార్థాలను వెంట వెంటనే తయారుచేసి అందించాలన్నారు. ప్రతి సబ్జెక్టుల వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలన్నారు. పిల్లలకు షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వారి యొక్క వ్యక్తిగత వివరాలు, ఆరోగ్య విద్య విషయాల పై ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం సిద్ధం చేయాలన్నారు. వసతి గృహాల పరిసరాలలో శానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థి నాయకుడు అబ్దుల్‌ఖుద్దూస్‌కు సన్మానం..



నవతెలంగాణ-మహబూబాబాద్
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ సెల్ ఎన్ఆర్ఐ యూకే లో సోమవారం ఘనంగా వేడుకలు జరిపారు. ఈవేడుకల్లో సర్వమత ప్రార్థనలు జరిపారు. ఈనేపథ్యంలో మన ప్రాంతానికి చెందిన మహబూబాబాద్ విద్యార్థి నాయకుడు అబ్దుల్ ఖుద్దూస్ కూడా పాల్గొన్నారు. ఈకారిక్రమంలో విద్యార్థి నాయకున్ని సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ ఖుద్దూస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత, జాతీయ అధ్యక్షునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అతని సేవ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా తనని సన్మానించిన బీఆర్ఎస్ సెల్ ఎన్ఆర్ఐయూకేకి కృతజ్ఞతలు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి





- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్
- పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-మరిపెడ
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. సోమవారం మరిపెడ సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా సంద ర్శించారు. ఈసందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను స్టేషన్ లోపల పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగాఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగితెలుసుకున్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్, డీసీఆర్బీ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, ఎస్సై బొలగాని సతీష్ , ఎస్ఐ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో.. హడావుడి..



నవతెలంగాణ-గూడూరు
ఉపాధి హామీ పథకంలో ఈఏడాది జరిగిన పనులకు ఆడిటింగ్ జరగనున్న నేపథ్యంలో ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో హడావుడి పెరిగింది. మండలంలోని గ్రామాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు వారివారి పరిధిలో జరిగిన పనుల వివరాల మాస్టర్లను పరిశీలిస్తూ, వివిధ ఎస్‌బీ రికార్డులను సరిచేస్తూ కార్యాలయంలో హడావుడిగా దర్శనమిచ్చారు. ఉపాధి హామీ పనుల రికార్డులను పరిశీలించేందుకు ఆడిటింగ్ బృందం సోమవారం మండల కేంద్రానికి చేరుకుంది. ఆడిట్ బృందం గ్రామాలలో జరిగిన వివిధ పనుల పరిశీలన సక్రమంగా చేస్తుందా? లేదా నామమాత్రంగా చేస్తారా.. ? కొన్ని గ్రామాలలో ఈఏడాది అధిక మొత్తంలో ఉపాధి హామీలో పనులు జరిగినట్లు ఆడిట్ బృందం క్షుణ్ణంగా పరిశీలిస్తుందా లేదా అనేది వేచి చూడవలసి ఉంది. ఆడిట్ బృందం పరిశీలనలో అవినీతి జరిగిందా..? అక్రమాలు జరిగాయా..? తేల్చవలసి ఉంది .

విద్యార్థినిలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి




- డీఈవో రవీందర్ రెడ్డి
- కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-తొర్రూర్
రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థినిలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో రవీందర్‌రెడ్డి కోరారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు న్యాయమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యతనిస్తుందని, అన్ని విధాల వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి త్వరలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాల, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, పాఠశాల ఎస్‌వో బి.శైలజ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి నాట్యోత్సవంలో వేదశ్రీ ప్రదర్శన..

నవతెలంగాణ-తొర్రూరు రూరల్



తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన సినీ దర్శకుడు గట్టు నవీన్ కుమార్-శిరీష దంపతుల కుమార్తె గట్టు వేదశ్రీ హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరుగుతున్న తాండవ కృష్ణ భారతీయ నృత్యోత్సవ కార్యక్రమంలో పాల్గొని కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. ఈసందర్భంగా వేదశ్రీని గ్రామస్తులు, పాఠశాల బృందం తదితరులు అభినందించారు.

కులగణనకు ప్రజలు సహకరించాలి



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:
తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేసి రాజకీయ, విద్య, ఉద్యోగ, వివిధ రంగాలలో 42 శాతం అవకాశాలు చట్టసభలలో ఉండాలన్న చిత్తశుద్ధితో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కులగణనకు అంకురార్పణ చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం జరిగిందని, ఇప్పటికీ కొంతమంది ప్రభుత్వంపై బురద చల్లే విధంగా వారి కుల గణనకు సహకరించకపోవడం శోచనీయమని, ఇప్పటికైనా 3.01 శాతం మిగిలిన వివిధ కులాల వారు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ఈనెల 18 నుండి 28 వరకు మిగిలిన వారు కులగణనలో అన్నిబీసీ కులాల వారు పార్టీల కతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఓబీసీ నాయకులు తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని, వెనుకబడిన కులాలను పైకి తీసుకురావాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అందరూ సహకరించాలని కోరారు. ఈసమావేశంలో కేసముద్రం మండల ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు చిట్లసంపత్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్‌గౌడ్, బీసీ నాయకులు ముదిగిరి సాంబయ్య, తరాల వీరేష్, సామల నరసయ్యలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తొర్రూర్
తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య చేతుల మీదుగా సోమవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించినట్లు తొర్రూర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణ తెలిపారు. ఈసందర్భంగా కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు మార్చిలో జరిగే వార్షిక పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కాపాడుకోవడమే అధ్యాపకుల ప్రథమ కర్తవ్యమన్నారు. చదువుల్లో తక్కువ సామర్థ్యం కనబరిచిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. వారు ఫెయిల్ కాకుండా ఉత్తీర్ణత సాధించేలా పరీక్షలకు సంసిద్ధం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోంటి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు హర్షం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్‌లో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం



నవతెలంగాణ-గూడూరు
మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం ప్రారంభించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలనే సదుద్దేశంతో మండల కేంద్రంలో మోడల్ హౌస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రూ.ఐదు లక్షల నిధులతో21.6 వెడల్పు,17.3 పొడుగుతో నాలుగు గదులు గల మోడల్ హౌస్ నిర్మాణం చేపట్టనున్నారు. ఇట్టి నిర్మాణ బాధ్యతలను మండల కేంద్రానికి చెందిన ఓ కాంట్రాక్టర్‌కు హౌసింగ్ అధికారులు అప్పగించారు. చురుకుగా పనులు కొనసాగుతున్నాయి.

క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేత



నవతెలంగాణ-గార్ల:
వడ్లమూడి దుర్గా ప్రసాద్ యూత్ అధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్‌లో సోమవారం మర్రిగూడెం గ్రామానికి చెందిన క్రీడాకారులకు వాలీబాల్ కిట్‌ను యూత్ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్.యాకూబ్‌పాషా, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య. బాబులాల్, మండల నాయకులు కె.ఉపేందర్‌రెడ్డి, వీరస్వామి, నయీమ్, గణేష్, జయంత్, సురేష్, సామాజిక ఉద్యమకారుడు మాళోతు శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభం

నవతెలంగాణ-పెద్దవంగర:



మండలంలోని రామచంద్రుతండాలోని నీటి పారుదల కాలువల్లో పేరుకుపోయిన పూడిక తీత, చెట్ల తొలగింపు పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీరెడ్డి సహకారంతో మండలం అభివృద్ధిలో అగ్రభాగాన నిలుస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోతు వెంకన్న, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గిరిజన సహకార సంఘం డైరెక్టర్ పదవి కోసం బరిలో ఏడుగురు
ఇద్దరు విత్ డ్రా

నవతెలంగాణ మహదేవపూర్

మండల కేంద్రంలోని గిరిజన సహకార సంఘం డైరెక్టర్ పదవి పోస్టులకు నిర్వహించే ఎన్నికల్లో భాగంగా 11నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి శైలజ తెలిపారు. సోమవారం గిరిజన సహకార సంఘం పరిధిలో ఈ నెల ఎన్నికలు 24న నిర్వహించే డైరెక్టర్ పోస్టులకుగాను జనరల్ 5పోస్టులకు 9మంది నామినేషన్లు, 2 మహిళా డైరెక్టర్ పోస్టులకు గాను ఇద్దరు మహిళలు మాత్రమే నామినేషన్లు దాఖలు చేసినట్టు తెలిపారు. మండలంలోని సూరారం గ్రామానికి సంబంధించి డైరెక్టర్ పోస్టుకు మేకల శంకరమ్మ, పలిమెల మండలం బూరుగూడెం గ్రామానికి సంబంధించి కురుసం బుజ్జక్క నామినేషన్లు దాఖలు చేసినట్లు వెల్లడించారు. దీనికి సంబంధించి మహిళా పోస్టులకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దాఖలు చేయగా జనరల్‌లో 9నామినేషన్లు దాఖలు కాగా లక్ష్మయ్య, గాదే గట్టయ్య విడ్రా చేసుకున్నారని ప్రస్తుతం బరిలో ఏడుగురు పోటీలో ఉన్నారని ఎన్నికల అధికారి తెలిపారు.

మృతుని కుటుంబానికి బడే నాగజ్యోతి పరామర్శ

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా మదనపల్లి గ్రామానికి చెందిన పోలబోయిన కొండయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ జెడ్పీ చైర్మన్ బడి నాగజ్యోతి సోమవారం పరా మర్శించి అతని భార్య సమ్మక్కకు ధైర్యం చెప్పి బీఆర్ఎస్ పార్టీ ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని బడే నాగజ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు పోరిక విజయరామ్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య మురళి ఆకుతోట చంద్రమౌళి మాజీ మండల పార్టీ అధ్యక్షులు గరిఘ రఘు, వేములపల్లి బిక్షపతి, గొర్రె సమ్మయ్య, తాళ్ల సాంబయ్య, లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.



అధైర్య పడొద్దు అండగా బీఆర్ఎస్
మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు.. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఎండీ గౌస్‌పాషాను, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బండారి మల్లయ్య, ఇందారపు సమ్మక్క కుటుంబాలను పరామర్శించి, ఓదార్చారు. అధైర్య పడొద్దు బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మాజీ ఎంపిటిసి రావుల కల్పన-మొగిళి, నాయకులు వాలా యాదగిరిరావు, అన్నమనేని మధుసూదన్‌రావు, మల్క రాజేశ్వర్‌రావు, నారామళ్ల నవీన్, అర్ని సత్తయ్య, బొబ్బిలి రమేష్, తిక్క వినయ్, శేనం నిఖిల్,రాజేష్,సది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పరీక్షలో 'సన్‌వ్యాలీ' ప్రతిభ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గణిత విశ్లేషణ సంఖ్యా శాస్త్రం అనంత శ్రేణులు అవిరామ భిన్నాల వంటి గణిత విభాగాలలో విశేష కృషి జరిపిన ప్రపంచ ప్రఖ్యాత గణిత మేధావి భారతీయుడు శ్రీనివాస్ రామానుజన్ అయ్యంగార్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ వారు విద్యార్థులలో దాగి ఉన్న



గణిత ప్రతిభను వెలికి తీసే క్రమంలో పుల్లూరిరామయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సన్ వ్యాలీ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి సీనియర్ విభాగంలో ఎనిమిదవ తరగతికి చెందిన ఎం.నిత్య జూనియర్ విభాగంలో నాలుగవ తరగతికి చెందిన ఎస్.రుద్రాంష్, జిల్లాస్థాయికి వి.నిహాన్, ఎం హార్ధిక్, దీక్షిత, శ్రేష్ఠ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ... నిత్యజీవితంలో ఉపయోగపడే మ్యాథ్స్ సంఖ్యలు, సంజ్ఞలు,గణిత భావనలు క్రమశిక్షణను,సమస్య సాధనను పెంపొందించేలా ఉపయోగపడతాయని ప్రతి విద్యార్థి గణితం పై మక్కువ పెంచుకోవాలని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తయారు కావాలని డైరెక్టర్లు మైనాల సురేష్,మీనం సతీష్, వేముల శంకర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొయ్యూర్ అడవిలో మంటలు..
అదుపు చేసిన ఫారెస్ట్ అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ ఫారెస్ట్‌రేంజ్ పరిధిలో మల్లారం, కొయ్యూర్ సెక్షన్, మల్లారం బిట్ పరిధిలోని అడవుల్లో ప్రమాదవశాత్తు సోమవారం మంటలు చెలరేగాయి.ఈ విషయం తెలుసుకున్న మల్లారం ఫారెస్ట్ సెక్షన్ అధికారి గొడుగు లక్ష్మన్, కొయ్యూర్ బిట్ అధికారి వెంకటేష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని చాకచక్యంగా వ్యవహరించి మంటలు అదుపు చేశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని వారు తెలిపారు. రానున్న వేసవిలో పశువుల కాపరులు, చీపురు, ఆకులు, వెళ్లే కూలీలు బీడీలు తాగి వేయద్దని,ఇలాంటి ఘటనలతో ప్రమాదవశాత్తు అడవులకు నిప్పు అంటుకొని అడవులు ధ్వంసం అయ్యే అవకాశం ఉందన్నారు.

హమాలీ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రంలో దళిత కుటుంబానికి చెందిన ఆరేపల్లి ఎల్లయ్య గత 25ఏండ్లుగా సివిల్ సప్లై హమాలీ కార్మికుడిగా పని చేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఆ కుటుంబాన్ని మల్లేష్ పరామర్శించి మనోధైర్యం కల్పించి నివాళులు అర్పించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జిల్లా కలెక్టర్ ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియాఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకుడు రామ్ రామచంద్ర మాదిగ, సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు ఆకునూరు జగన్, గంధం రాజశంకర్ పాల్గొన్నారు.

'సోనియమ్మ కుటీరం'కు జిల్లా యువజన నేతలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సోనియమ్మ కుటీరం సదస్సుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ముఖ్య నేతలు తరలి వెళ్లారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బంధం ఉమేష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు నగునూరి రజినీకాంత్‌లతో పాటు మరో 15మంది యూత్ సభ్యులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా యువజన కాంగ్రెస్ నాయకులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ములుగు

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యమాని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు, ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి హాజరయ్యారు. మల్లంపల్లి మండలంలోని బాగ్యతండాలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణరావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కలిసి కళ్యాణ లక్ష్మి పథకానికి కారణమైన కీమానాయక్ కుటుంబ సభ్యులైన అతని కూతురు అల్లుడు, వారి పిల్లలకు, ఆ గ్రామంలోని మహిళలకు చీరలు పంపిణీ చేసి, కెసిఆర్ ప్రజా శ్రేయస్సు కోసం ప్రవేశపెట్టిన పథకాలను,అణగారిన వర్గాల కోసం ఆయన పడే తపనను, కెసిఆర్ గొప్పతనాన్ని వారికి తెలుపుతూ ఆయనను కొనియాడారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రీన్‌ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటి, కేక్ కట్ చేసి కేసీఆర్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత జిల్లా ఆస్పత్రిలో ఆస్పత్రి సిబ్బంది, పార్టీ శ్రేనులతో కలిసి రోగులకు పండ్లను పంపిణీ చేశారు.

మంగపేట : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలను మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ సీనియర్ నాయకుడు చిట్టి మల్ల సమ్మయ్యల ఆధ్వర్యంలో కెసిఆర్ మండలంలోని తిమ్మంపేట క్రాస్ రోడ్డు వద్ద కేక్ కట్ స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, సహకార వ్యవసాయ సంఘం చైర్మన్ తోట రమేష్, నిమ్మగడ్డ ప్రవీణ్, పూసల నరసింహారావు, సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి, దిగుండ బాబు, మూగల రమేష్, పిల్లలమర్రి వేణు, ముప్పారపు సందీప్, మల్లూరు దేవస్థానం



చైర్మన్ నూతలకంటి ముకుందం. కొమరం ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మండలంలోని చల్వాయి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి తుమ్మల హరిబాబు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పసర గ్రామంలో బి.ఆర్.ఎస్ కార్యకర్తలు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులులకావత్ నరసింహనాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కెసిఆర్ పాత్ర చిరస్మరణీయమని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని తెలిపారు. అభివృద్ధి అంటేనే కెసిఆర్‌ని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన పాలన మన కేసీఆర్ అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్, మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం ఐటిడిఏ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ ఆవరణలో మొక్కలను నాటారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎండి.ఖాజాపాషా మాట్లాడుతూ క్రీడామైదానంలో క్రీడాకారులు సేద తీరేందుకు మొక్కలను నాటడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, నూతి రమేష్, నూక ప్రభాకర్, దొడ్డ కష్ణ, జాడి బోజారావు, కాళ్ల రామకష్ణ, గండెపల్లి నర్సయ్య, పెంచికల లక్ష్మీనారాయణ, హరీఫ్, బూర వెంకన్న, మాదరి రాంబాబు, ఎంపెల్లి రాజు, దేపాక సాగర్, తిరుపతి, హుస్సేన్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బీఆర్ఎస్ నాయకులు సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఏటూరునాగారం రక్తనిధి కేంద్రానికి 23 యూనిట్లు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్‌తోపాటు నాయకులు మల్లారెడ్డి, కాళ్లరామకష్ణ, చిన్ని, ఖాజాపాషా, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండలంలోని మేడారం వనదేవతల సన్నిధిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. మొదట జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అంతరం మామిడి తోటలో ఒక చెట్టును నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంతం అభివద్ధి అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్ళీ అధికారులకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దండుగల మల్లయ్య, కార్యదర్శి పోగు నాగేష్, మాజీ మండల అధ్యక్షులు, మాజీ రైతు సమన్వయ కమిటీ జిల్లా నాయకులు దిడ్డి మోహన్ రావు, నూశెట్టి రమేష్, మాజీ మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రేగ నరసయ్య, మాజీ సర్పంచులు చిడం బాబురావు, గడ్డం అరుణ, మహిళా నాయకులు సోమ నాగమ్మ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా భరోసా సెంటర్
భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

బాధిత మహిళలు, బాలికలకు భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రం వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఎస్పీ మాట్లాడారు. భరోసా కేంద్రం, హింస, లైంగిక బాధిత మహిళలకు, బాలికలకు వైద్యం, కౌన్సెలింగ్, లీగల్ ఇతర రకాల సేవలు అందిస్తుందని, బాధితులకు అండగా ఉంటూ మనోధైర్యం కల్పిస్తుందన్నారు. భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు న్యాయం జరిగేలా కృషి చేస్తుందని పేర్కొన్నారు.భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి, హింసకు గురైన మహిళలకు పోలీస్‌స్టేషన్‌లకు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయన్నారు. హింస, లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలకు రక్షణ కల్పించడమే భరోసా కేంద్రాల లక్ష్యమన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, బాలికలకు సంబంధించిన కేసు పోలీసుస్టేషన్‌లో నమోదు కాబడిన



సమయం నుంచి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ, భరోసా సెంటర్ల గురించి అవగాహన కల్పిస్తున్న సిబ్బందిని ఎస్పీ అభినందించారు. భరోసా కేంద్రంలో పని చేస్తున్న ఉద్యోగినుల సమస్యలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్, ఎస్సై స్వప్నకుమారి, భరోసా కో-ఆర్డినేటర్ వి. మానస, లీగల్ అడ్వైజర్ కే. అఖిల, సపోర్ట్‌పర్సన్స్ రమ్య, తులసి, సుజాత, ఏఎన్ఎం హారిక పాల్గొన్నారు.

తన తప్పులను కప్పి పుచ్చునేందుకే ఆరోపణలు
మాజీ సర్పంచ్ అక్రమాలు బయటికి వస్తున్నాయని అక్కసు
కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లాల్ పాషా





నవతెలంగాణ-ములుగు

మండలంలోని జాకారం మాజీ సర్పంచ్ దాసరి రమేష్ తనపై నిరాధారణమైన ఆరోపణలు చేస్తూన్నారని కాంగ్రెస్ జాకారం గ్రామ పార్టీ అధ్యక్షులు లాల్‌పాషా ఆరోపించారు. గ్రామపంచాయతీ భూమిని తాను ఆక్రమించానని ఆరోపిస్తూ తనపై అక్కాస్ వెళ్లగకుతున్నాడని అన్నారు. 40ఏండ్ల నుంచి తమ కుటుంబం అక్కడే జీవనోపాధి కోసం షాపును నిర్వహించుకుంటున్నామని తెలిపారు.ఈ విషయం జాకారం గ్రామస్తులు అందరికీ తెలుసని అన్నారు. ఈ క్రమంలో మాజీ సర్పంచ్ కొంతమంది వ్యక్తుల దగ్గర లక్షల రూపాయలను తీసుకొని గ్రామకంఠం భూమిని ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నాడని తెలిపారు. మరొక వ్యక్తికి ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసి పెద్ద మొత్తంలో సొమ్ము మూటగట్టుకున్నాడని ఆరోపించారు.కావాలనే దురుద్దేశంతో తనపై బురదజల్లేందుకు మాజీ సర్పంచ్ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. మాజీ సర్పంచ్ హయంలో జరిగిన అవకతవకలపై కొన్ని విషయాలు వెలుగులోకి వస్తున్న క్రమంలో వాటిని కప్పిపుచ్చుకునేందుకు తనపై ఇలాంటి ఆరోపణ చేస్తున్నాడని అన్నారు. తాను నిర్వహించుకుంటున్న షాప్ స్థలంకు, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తాను షాపు నిర్వహించుకుంటున్నప్పటి నుంచి ఆ స్థలంపై గ్రామపంచాయతీకి పన్ను చెల్లిస్తున్నానని తెలిపారు.




కేజీబీవీలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నవతెలంగాణ-తాడ్వాయి


మండలంలోని కేజీబీవీ విద్యాలయంలో కేజీబీవీ ప్రిన్సిపల్ ఇర్ప పుష్పనీలా ఆధ్వర్యంలో సోమవారం ఆర్బిఐ విడిఐఎస్ పెట్టంగ సంస్థల ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా తాడ్వాయి కెనరా బ్యాంకు మేనేజర్ సునీల్ కుమార్ హాజరై మాట్లాడారు.విద్యార్థులు చిన్నవయసునుండే పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. అలా చేసిన పొదుపును సురక్షితంగా ఉండే పథకాలలో ఎలా భద్రపరుచుకోవాలో వివరించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియంత్రిత సంస్థలలో మాత్రమే డిపాజిట్ చేయడం, లేదా అప్పు తీసుకోవడం చేయాలన్నారు. ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని బ్యాంక్ కస్టమర్స్ ఎవరు తమ ఓటీపీ ఏటీఎం పిన్ పాస్వర్డ్‌లు ఎవ్వరికి చెప్పకూడదని తెలిపారు. ఒకవేళ పొరపాటున ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా "వీడి" సంస్థ క్లస్టర్ కోఆర్డినేటర్ సంతోష్, కౌన్సిలర్ భాస్కర్, అనిల్, పాలరాజ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుల సమావేశానికి హాజరైన వంగ రవియాదవ్

నవతెలంగాణ-ములుగు



గాంధీ భవన్లో రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఓబీసీ రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయగా ఆ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఓబీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ కెప్టెన్ అజయ్‌సింగ్ యాదవ్, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పాల్గొన్న సమావేశంలో ములుగు నుండి జిల్లా ఓబీసీ చైర్మన్ వంగ రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగ రవి యాదవ్ మాట్లాడుతూ బీసీలకు ప్రాధాన్యత కల్పించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఇది వరకు వచ్చిన పార్టీలన్నీ బీసీల ఓట్లు దండుకుని సీట్లు గెలుచుకుని అందలం ఎక్కాయి. కానీ బిసిలను మాత్రం విస్మరించారని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రతి కులానికి సమాన వాటా దక్కేలా చేస్తానని ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ కుల గణన, సమగ్ర కుటుంబ సర్వే చేసి జనాభా దామాషా ప్రకారం బీసీలకు సమాన వాటా కల్పిస్తూ బీసీ రిజర్వేషన్లు 42శాతానికి పెంచి బీసీలకు అన్ని సంక్షేమ పథకాల్లో సమాన వాటా అందేలా కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ములుగు మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు పొడాల ఓంప్రకాష్, మంగపేట మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు ఆదినారాయణ, జిల్లా ఓబీసీ సెల్ కోశాధికారి ఓడ రాజు గౌడ్, ములుగు మండల ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బొంతల వేణు, ఓబీసీ సెల్ జిల్లా నాయకులు ఓజ్జల కుమార్, నటరాజ్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటబోయిన నరసింహారావు, చందర్లపాటి శ్రీనివాస్, తోట అశోక్ పాల్గొన్నారు.



హేమాచలంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మంగపేట

తెలంగాణ ఉద్యమకారుడు రాష్ట్రతొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినం పురస్కరించుకొని సోమవారం మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో ఆలయ చైర్మన్ నూతలకంటి ముకుంద ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. కెసిఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మళ్లీ అధికారం చేపట్టి ప్రజలకు తనదైన శైలిలో సుభిక్షమైన పాలనను అందించాలని కోరుతూ పూజలు చేసినట్లు చైర్మన్ ముకుంద తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ, బిఆర్ఎస్ నాయకులు కుమారస్వామి, సాంబయ్య, మహేష్, సోహై గౌరీ, శంకర్, ముజాహిద్ పాల్గొన్నారు.



కవి సమ్మేళనంలో ములుగు కవులు,రచయితలు

నవతెలంగాణ-ములుగు

వరంగల్ హంటర్ రోడ్‌లోని శ్రీ వ్యాస ఆవాసంలో భండారు సదశివారావు స్మారకార్థం కవి సమ్మేళనం నిర్వహించగా ఇందులో ములుగు నుండి కొండ్లే శ్రీనివాస్, కొత్తపల్లి పోషన్న, బైకని రాజులు పాల్గొని హిందువుగా జీవించు-హిందువునని గర్వించు అనే అంశంపై తమ కవితలు వినినిపించారు. విజేతలుగా నిలిచిన ముఖ్య అతిథులచే సన్మానం పొంది బహుమతులు అందుకున్నారు. బండారు ఉమామహేశ్వర్‌రావు అధ్యక్షత వహించగా, నగర ప్రధాన కార్యదర్శి తాడి చెర్ల రవి, కవి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో వరంగల్ విభాగ్ సంఘ చాలకులు (ఆర్ఎస్ఎస్) ఆచార్య చిలుకమారి సంజీవ, ప్రముఖ వైద్యులు శివసుబ్రహ్మణ్యం, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి పటాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని చిట్యాల సామాజిక ఆసుపత్రిలోని రోగులకు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ మాట్లాడుతూ రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్తూరి రాజిరెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్‌బాబు, మండల యూత్ అధ్యక్షులు టౌటం నవీన్ మహిళా అధ్యక్షురాలు ఈర్ల మల్లక్క, శ్రీదేవి ఎరుకొండ రాజేందర్, మడికొండ రవీందర్‌రావు, కట్రేవుల కుమార్, సాద మల్లయ్య నాగరాజు పాండ్రాల విరాస్వామి చిలుముల రమణచారి, దుదిపాల తిరుపతిరెడ్డి, పెరుమడ్ల రవీందర్, ఏరుకొండ రఘు, వెంకట్‌నాయక్ పాల్గొన్నారు.

మల్హర్‌రావు : భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన తాడిచర్లలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, తాడిచర్ల మాజీ ఎంపిటిసి రావుల కల్పన-మొగిలి, బీఆర్ఎస్ నాయకులు అన్నమనేని



మధుసూదన్‌రావు, బూడిద మల్లేష్, దేవర్నేని రాజేశ్వర రావు, మల్క రాజేశ్వరరావు, గుమ్మడి రవి, కామ బాపు, శ్రీరాముల ప్రశాంత్, చల్లా కుమార్, మల్క కిషన్, రాజయ్య రమేష్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

గణపురం : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కర్ణాకర్‌రెడ్డి కేటీఆర్ యువసేన నియోజకవర్గం ఇంచార్జ్ పిన్నింటి మణిదీప్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, కేటీఆర్ యువసేన జిల్లా అధ్యక్షుడు భరత్‌రెడ్డి. నాయకులు తోట శ్రీనివాస్, బైరగాని కుమారస్వామిగౌడ్, రత్న రవి, బొట్ల స్వామి, పేరాల దేవేందర్‌రావు, తంగళ్లపెల్లి వెంకన్న, పెంచాల రవీందర్, కట్ల శంకరయ్య, ఆకుల తిరుపతి, రామంచ భద్రయ్య, వైనాల వెంకటేష్, ఈర్ల సారయ్య, గాజర్ల చింటుగౌడ్, మార్క సాయిగౌడ్, వాజిత్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్ : కెసిఆర్ మరెన్నో పదవులు అలంకరించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు చింతల భారతమ్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 71వ జన్మదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్‌నగర్‌లో బీఆర్ఎస్ మహిళ నాయకులు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం భారతమ్మ మాట్లాడుతూ కలకాలం పాటు కేసీఆర్ మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళ నాయకులు ఎండీ షరీఫా, రజిత, ఓరుగంటి లక్ష్మి, మెండు వాణి, రామస్వామి, పాల్గొన్నారు.

మహదేవపూర్ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 71వ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని చౌకిదార్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఎండీ అలిమ్‌ఖాన్, నాయకులు ఆనకారి ప్రకాష్, కూరతోట శ్రీహరి, కడార్ల శంకర్, మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న సుంకే మధు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పలిమెల :మండలంలోని పంకెన గ్రామంలో తెలంగాణా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పాగె సడవలి, పంకెన గ్రామ శాఖ అధ్యక్షులు మోతె కిష్టయ్య నాయకులు పాల్గొన్నారు.



కేంద్ర బడ్జెట్‌పై 19న నిరసన

● కమ్యూనిస్టు పార్టీల నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ ఈనెల 19న వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమ్యూనిస్టు పార్టీల నాయకులు తెలిపారు. సోమవారం శివనగర్ లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ ఈనెల 18,19 తేదీలలో దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టాలని కమ్యూనిస్టు పార్టీలు ఇచ్చిన పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. 19న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈసమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల, ఎంసీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి, ఆర్ఎస్‌పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎస్‌యూసీఐ నాయకుడు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధర్యంలో.. కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు..

నవతెలంగాణ-నర్సంపేట



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. గురిజాల గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబురాలను పంచుకున్నారు. ప్రతి కార్యకర్త 3 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ బాధ్యుడు శానబోయిన రాజ్‌కుమార్, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, గోనె యువరాజు, తిమ్మంపేట మాజీ సర్పంచ్ సాగర్, పైసా ప్రవీణ్ తదితరులు పాల్గొనగా పుట్టిన రోజు వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు నామాల సత్యనారాయణ, కోమండ్ల గోపాల్ రెడ్డి, మోటూరి రవి, కొడారి రవి, ఈర్ల నర్సింహారాములు, చిన్నపెల్లి నర్సింగం తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. దుగ్గొండి మండలంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసం వెలుగుల బడి

● ప్రొఫెసర్ అనంతలక్ష్మీ

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థుల భవిష్యత్తు కోసం వెలుగుల బడిని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రొఫెసర్ అనంతలక్ష్మి అమ్మ తెలిపారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామంలో సోమవారం జేడీ లక్ష్మీనారాయణ జేడీ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కవిత రెడ్డి ఆధ్వర్యంలో విలువల బడి అనే కార్యక్రమం విజయవంతం గా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రొఫెసర్ అనంత లక్ష్మి అమ్మ పాల్గొని మాట్లాడారు. పిల్లలకూ చదువు పైన, తెలుగు భాష మీద సలహాలు, సూచనలు చేశారు. జేడీ ఫౌండేషన్ వారు నిర్వహించే విలువల బడి మి జీవితాల్లో వెలుగులు నింపాలని వారికి తల్లీ తండ్రులందరు సహకరించి పిల్లలకు మంచి భవిష్యత్తు చేకూరాలని ఆమె ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఏనుగల్లు విలువల బడి ట్యూటర్ గూడ పద్మ జేడీ ఫౌండేషన్ టీం సభ్యులు పాల్గొన్నారు.

గ్రాండ్ ఎంట్రన్స్‌లను పరిశీలించిన మేయర్

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహానగరపాలక సంస్థ పరిధిలో నిర్మిస్తున్న గ్రాండ్ ఎంట్రన్స్ (ముఖ ద్వారాలను) సోమవారం గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ధర్మారం ప్రాంతంలో నర్సంపేట వైపు బల్దియా పరిధి వద్ద నిర్మిస్తున్న గ్రాండ్ ఎంట్రన్స్ తో పాటు, ఖమ్మం వైపు గల ఎంట్రన్స్‌ను బొల్లికుంట ప్రాంతంలో సోమవారం మేయర్ గుండు సుధారాణి పరిశీలించి నిర్మాణ తీరును సంబంధిత కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఈరెండు ముఖద్వారాల పనులను 20 రోజుల లోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

నవతెలంగాణ-రాయపర్తి



బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బాలు నాయక్ తండాలో గ్రామ కమిటీ ఆహ్వానం మేరకు దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయానికి ఆర్థికసాయం చేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. తదుపరి బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జగన్, నలమాస సారయ్య, గూబ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీదూడల మల్లికార్జునస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి విరాళాలు..

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని గోపనపల్లి లోని శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృధి పునర్నిర్మాణంలో భాగంగా శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీకి గోపనపల్లి స్థానికులు విరాళాలు అందజేయుటకు ముందుకు వస్తున్నారని ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు. సోమవారం గ్రామానికి చెందిన కీ.శే. మొగుళ్ల బీరయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భార్య కోమల కొడుకులు, కోడళ్లు రఘుమోహన్-ప్రవళికలు ఆలయ పునర్నిర్మాణానికి రూ.11,116 విరాళంగా అందజేశారు. అదే గ్రామానికి చెందిన భాషిపాక యాకయ్య-లక్ష్మీ దంపతులు రూ.5116, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు-విజయలక్ష్మి దంపతులు రూ.5116, ముంజాల మల్లేష్ - అరుణ దంపతులు ఆలయ పునర్నిర్మాణం కోసం విరాళం గా రూ.10116 అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగబోయే ధ్వజస్తంభం ఏర్పాటు కోసం విరాళాలు అందజేయుటకు ముందుకురావాలని కోరారు.

భవన నిర్మాణ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



భవన నిర్మాణ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు జారీ చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు. నూతన భవనాల నిర్మాణాలకు అనుమతుల మంజూరు బడా భవన నిర్మాణాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌ల జారీకై సోమవారం కమిషనర్ నగర పరిధి సుబేదారి ప్రాంతంలోగల పోస్టల్ కాలనీ, ప్రకాశ్ రెడ్డిపేట ప్రాంతంలో గల లోటస్ కాలనీ, ఖాజీపేట ప్రాంతంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నమోదు చేసిన వివరాలను కొలతలు వేసి పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ టీఎస్-బీపాస్ ద్వారా భవన నిర్మాణాల అనుమతులకోసం దరఖాస్తు చేసిన నేపథ్యంలో సూచించిన ధ్రువపత్రాలు నమోదు చేసి నిబంధనలు పాటిస్తే చట్టానికి కు లోబడి అనుమతులు మంజూరు చేస్తామని నిబంధనలు ఉల్లంఘించే వారికి అనుమతులు ఇవ్వడం జరగదని కమిషనర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఇన్‌ఛార్జ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసీపీ ఎర్షాద్, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా.. కేసీఆర్ జన్మదిన వేడుకలు..







నవతెలంగాణ-వర్ధన్నపేట:

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన్నాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేటలో పట్టణ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై కేకు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఇల్లంద రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో చంద్ర శేఖర్ రావు పేరున ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎంఎంఆర్ గార్డెన్‌లో కేక్ కట్ చేసి, స్వీట్స్‌లు పంపిణీ చేశారు. ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జడ్పీటీసీ లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ:

బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద పార్టీ సీనియర్ నాయకుడు కేతిరి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంద్రాతి భాస్కర్ పత్రి రాజాపోషాలు, పత్రి సుభాష్, పసులాది మల్లయ్య, పస్తం యాదగిరి, పున్నం ప్రభాకర్, సౌరం కళ్యాణ్, కట్ల నాగరాజు, రాపర్తి శ్రీనివాస్, కేతిరి సమ్మక్క, ఎండీ.సలీమ్, అంబాల సత్యం, నవీన్, అశోక్, సునీల్, హైమావతి, సరోజన, వనజ, అన్నపూర్ణ, యాకుబీ, పద్మ, గౌసియా, వినమాల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సంగెం:

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేసీఆర్‌కు మండల ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి జక్క మల్లయ్య, జిల్లా మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందం, మండల మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, జిల్లా, మండల నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి:

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేసీఆర్ చేసిన పోరాటం మరుపురానిదని బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పర్వతగిరి బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పర్వతగిరి పీఏసీఎస్ చైర్మన్ ఎం.మనోజ్ కుమార్, మట్టపల్లి చిన్నమాధవరావు, మాజీ సర్పంచ్‌లు, చింతపట్ల మాలతీ సోమేశ్వర్‌రావు, సోమారం మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, కల్లెడ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండీ షబ్బీర్, వడ్లకొండ మాజీ సర్పంచ్ ఆమడగాని రాజు యాదవ్, బోట్ల కిష్టయ్య మాజీ కిష్టయ్య, బరిగెల విజయ, చింతనెక్కొండ ఉప సర్పంచ్‌లు దర్నోజు దేవేందర్, మండల ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్, మండల యూత్ బూర శ్యామ్, మట్టపల్లి వంశీ రావు, బూర యాకయ్య, సదానందం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జీడీ గట్టయ్య, బోట్ల భాస్కర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ డబ్బేట నరేష్, రంగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి:

మండలం లోని ఏనుగల్లులో సోమవారం బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎఎంసీ మాజీ మార్కెట్ డైరెక్టర్ వర్ధన్నపేట నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి బోయినపల్లి యుగంధర్ రావు, మాజీ సర్పంచ్ సంధ్యారాణి నర్సింగం, మాజీ ఎంపీటీసీ కోల మల్లయ్య, రైతుబంధు కో-ఆర్డినేటర్ డాక్టర్ లింగమూర్తి, నాయకులు సంపత్ రావు, ఆత్మ డైరెక్టర్ బుక్క కుమార్‌స్వామి, మాజీ సర్పంచ్ బోడా ఈర్య నాయక్, మాజీ వార్డ్ మెంబర్లు శ్రీనివాస్, నాగరాజు, యూత్ నాయకులు నల్లపు రంజిత్, వినోద్, కానిగంటి రాజు, గౌరారపు రాజు, మాసాని గిరిబాబు, అరిగెల రామకృష్ణ వివిధ గ్రామాల అధ్యక్షులు అసవత్ రవి, బానోతు మోహన్, మూడు రవి, లాలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి:

మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణిలు పాల్గొని కేక్ కట్ చేసి బస్టాండ్ లోని ప్రయాణికులకు పండ్లను పంపిణీ చేశారు, ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మురళీధర్ రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీనివాస్, శివాజీ, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్:

బెదిరింపులకు కుట్రలకు గులాబీ సైనికులం భయపడమని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం పోచమ్మమైదాన్‌లో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మ దిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ జన్మదిన వేడుకలు చూసి సహించని కొందరు అల్లరి మూకలు కుట్రలు చేశారని మండిపడ్డారు. కెసిఆర్ జన్మదినం సంద ర్భంగా కలెక్టర్ అనుమతి తీసుకున్నప్పటికి సంబంధించిన అధికారులు ఇంతటి దారుణనికి పాల్పడటం సిగ్గుచేటన్నారు.

ఖానాపురం:

నర్సంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 71 వ జన్మదిన వేడుకలు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమక్షంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలుపుతున్నారు. . ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ, పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, మండల నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయపర్తి:

తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. తదుపరి కొత్త రాయపర్తి శ్రీ రామలింగేశ్వర స్వామి(శివాలయం) దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, నాయకులు గారె నర్సయ్య, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, బందెల బాలరాజ్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, ఐత రామ్ చందర్, ముద్రబోయిన సుధాకర్, చందురామ్, గజవెల్లి ప్రసాద్, గాదె రవీందర్‌రెడ్డి, జగన్, చెడుపాక కుమార్, సంధి దేవేందర్‌రెడ్డి, ఐత కుమార్, చందునాయక్, గబ్బెట యాకయ్య, గుడ్ల గురునాథం, ఎల్లస్వామి, సాయిగౌడ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, ఉబ్బని మధు తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ:

తాము గులాబీ సైనికులమని బెదిరింపులకు, కుట్రలకు భయపడేది లేదని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు సోమవారం కేసీఆర్ 72వ జన్మదినం సందర్భంగా పోచమ్మ మైదాన్ లో ఏర్పాటు చేసిన కేసీఆర్ భారీ కటౌట్ ను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు. దీంతో విషయం తెలిసిన వెంటనే పార్టీ శ్రేణులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కేసీఆర్ కటౌట్ ను మళ్లీ అదే స్థానంలో పెట్టించారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-గూడూరు

టీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. పార్టీ ఆవరణంలో మొక్కలు నాటారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మాజీ జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ఎండీ.ఖాసీం, మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, మండల నూకల సురేందర్, వైస్ ఎంపీపీలు అరె వీరన్న, బోడ కిషన్, సీనియర్ నాయకులు వాంకుడోతు కటార్ సింగ్, చేదురు వెంకన్న, బెజ్జం రమేష్, రహీం భాషా, శ్రీహరి, కాల్సని వేణుమాధవరెడ్డి, జలగం సంపత్ రావు, వివిధ గ్రామాల ముఖ్య టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

తొర్రూర్:

బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71 వ జన్మదిన సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు తొర్రూర్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాటిమీద దేవాలయంలో ప్రత్యేక పూజలు, ప్రత్యేక అర్చనలు చేయించారు. అనంతరం గ్రీన్ ఇండియా చాలెంజ్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వేల్పుకొండ రాంబాబు, తొర్రూర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మొక్కలు నాటి, కేక్ కట్ చేసి తెలంగాణ జాతిపిత కెసిఆర్ పుట్టిన రోజు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, మాజీ జడ్పీటీసీ మంగలపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిన్న అంజయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ప్రదీప్‌రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి నలమాస ప్రమోద్, పార్టీ కార్యదర్శి కుద్ర శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎస్‌కే.అంకూస్, ఎన్నమనేని శ్రీనివాస్‌రావు, శ్యామకూరి ఐలయ్య, కాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర:

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంచుకున్నారు. అనంతరం పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సీనియర్ నాయకులు పాకనాటి సునీల్‌రెడ్డి తో కలిసి మాట్లాడారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఉండి, పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజల సంక్షేమానికి పరితపించిన నాయకుడని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, నాయకులు పోలకొండ కృష్ణమూర్తి శర్మ, యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, శ్రీనివాస్, రాము, రాజు, వేణు, భిక్షపతి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం:

మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గార్ల:

తెలంగాణ రాష్ట్ర ప్రధాత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అ పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ లు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పానుగంటి రాధాకృష్ణ, మీగడ శ్రీనివాస్, జి.గణేష్, భాస్కర్‌రావు, శ్రీనివాస్, శంకర్, కిరణ్, చంద్రశేఖర్, జానీ, షఫీయుద్దీన్, వినోద్ తదితరులు ఉన్నారు.

శ్రీనివాస్ ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో.. మెగా హెల్త్‌క్యాంపు

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని శ్రీనివాస్ ఎంటర్‌ప్రైజెస్ స్వరాజ్ ట్రాక్టర్ షోరూం డీలర్ ఏపూరి శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో స్వరాజ్ ట్రాక్టర్ షోరూం 47 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వర్ధన్నపేటలో ఉచిత కంటి, రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా జీఎం స్రవంతి మాట్లాడుతూ 47 సంవత్సరాలలో 12 వేల ట్రాక్టర్లను విక్రయించడం జరిగిందని కష్టమర్లకు రైతులకు శ్రేయోభిలాషులకు సేవ చేయాలనే ధృఢ సంకల్పంతో మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించినట్లు తెలిపారు ఎంజీఎం వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని, నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్ జీఎం శ్రవణ్‌రెడ్డి, తెలంగాణ స్టేట్ సర్వీస్ మేనేజర్ ఎస్.రవిశంకర్, ఎంజీఎం బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, శరత్ ఐ హాస్పిటల్ సిబ్బంది, వర్ధన్నపేట పట్టణ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కంజర్ల రవికుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్స్ పంపిణీ



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కల్వల జిల్లా పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ (ఎన్ఎఫ్‌హెచ్‌సీ) ఫౌండేషన్ సంస్థ వారి మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా కెరీర్ గైడెన్స్, ప్రేరణ సదస్సు నిర్వహించి, పదవ తరగతి పాలిటెక్నిక్, జూనియర్ కాలేజీ, గురుకులం ఎంట్రన్స్ పరీక్షల స్టడీ మెటీరియల్స్, డిక్షనరీ, స్వామి వివేకానంద, పెన్స్, అబ్దుల్ కలాం, వివిధ పుస్తకాలు విద్యార్థులకు, పాఠశాల లైబ్రరీకి ఉచితంగా పంపిణీ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడిల్లు తెలియజేసారు. .ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, సదానందం, బాలశౌరెడ్డి, నాగేందర్, ఫౌండేషన్ సభ్యులు సుమన్, చంద్రశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్



మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ క్షమాపణలు చెప్పాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, శంతన్ రామరాజు

నవతెలంగాణ-మహబూబాబాద్

మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ భేషరతుగా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు డిమాండ్ చేశారు. సేవాలాల్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ పట్ల మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ వ్యాఖ్యలను నిరసిస్తూ మహబూబాబాద్ మున్సిపల్ పరిధి 23వ. వార్డులో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. నాయకులు కోలా సత్యం సారధ్యంలో కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో శంతన్ రామరాజు మాట్లాడారు. గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ గుడి నిర్మాణం పేరుతో రాజకీయం చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ నిధులతోపాటు గిరిజనుల సహాయసహకారాలతో నిర్మించిన భవనాలు తనవిగా పేర్కొనడం పట్ల గిరిజనులతో పాటు సభ్యసమాజం వ్యతిరేకిస్తున్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఈవిషయంలో ఎమ్మెల్యే మురళీ నాయక్ రాజీనామా చేసి మళ్ళీ గెలవాలనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచింది ఐదేండ్లు ప్రజలకు సవచేయడానికేనని, మురళీ నాయక్ అంటే బ్రాండ్ అని పారదర్శక పాలనకునిదర్శనమన్నారు. ఇప్పటికైనా శంకర్ నాయక్ వాస్తవాలు గ్రహించి ఎమ్మెల్యే మురళీ నాయక్ పట్ల చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోనె శ్యామ్‌రావు, అలువాల లాలయ్య, బండి శ్రీహరి, భట్టు వెంగల్, ఎర్రంశెట్టి శంకర్, సూరనేని కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

బత్తుల సిద్ధేశ్వర్ బృందానికి సన్మానం..

నవతెలంగాణ-కురవి



బీసీ వాదాన్ని గెలిపించుకోవాలి, ఈసారి బీసీల ఓట్లు బీసీలకే వేసుకో వాలని, రాష్ట్ర ప్రభుత్వం కులగణన రీ సర్వే చేయడం అభినందనీయమని హిందూ మహా సభ వ్యవస్థాపకులు బత్తుల సిద్దేశ్వర్, సామాజిక వేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్‌లు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సమరయోధుల గ్రామాలను కలుపుతూ హైదరాబాద్ గోల్కొండ కోట నుండి వరంగల్ కోట వరకు సుమారు 800 కిలోమీటర్ల పాదయాత్ర చేసి, సోమవారం కురవి వీరభద్ర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా మానుకోట జిల్లా బీసీ నాయకులు కొండబత్తుల యాదగిరి, డాక్టర్ .శ్రీనివాస్, డాక్టర్ పరికిపండ్ల అశోక్‌ల ఆధ్వర్యంలో బత్తుల సిద్దేశ్వర్ టీంకు ఘన స్వాగతం పలికి కూరవి వీరభద్ర స్వామి ఆలయంలో ఘనంగా సన్మానించారు. . ఈకార్యక్రమంలో హిందూ బీసీ మహాసభ నాయకులు దుబ్బకోటి ఆంజనేయులు, ఇందురపు తిరుపతి, చింతకుంట్ల మహేష్, చైతన్య, శంకర్, జయమ్మ, మౌనికలతో పాటు మానుకోట బీసీ నాయకులు ఆమెడ నారాయణ, డాక్టర్ ఆర్.శ్రీనివాస్, కొండబత్తుల యాదగిరి, కట్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.